

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు, ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

అన్నకు బాయ్ చెప్పేందుకు వెళ్లి.. అనంతలోకాలకు వెళ్లిన చిన్నారి

- పాఠశాల బస్సు కింది పడి చిన్నారి మృతి
- జవహర్‌నగర్‌లో ఘటన



వివరాలు 8లో

అవకాశమిస్తే ప్రజా సమస్యలను పరిష్కరిస్తా

- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

వివరాలు 8లో

అధికారులందరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండేలా చర్యలు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్
- జిల్లా నోడల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర శాసనసభ ఎన్నికల దష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకో వాలని, జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతా వరణంలో జరిగేలా ముందస్తు ప్రణాళికతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరే ట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో కలిసి జిల్లాలోని నోడల్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడకల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) ఎన్నికల్లో అక్రమంగా నగదు పంపిణీ, మద్యం, డ్రగ్స్ వంటి ఇల్లీగల్ కార్యక్రమాలు జరగకుండా ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ బందాలు ఇప్పటి వరకు చేసిన కేసులు, పనుల గురించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వ్యయ పరిశీలకుల బందంలో తీసుకున్న చర్యలపై అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. సీ-విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 229 ఫిర్యాదులు వస్తే పరిష్కరించినట్టు వివరించారు. కంట్రోల్ రూంకు వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050కి వచ్చిన ఫిర్యాదులు, ఫోన్ కాల్స్‌పై పూర్తి సమాచారాన్ని సేకరించారు. స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఓటర్ల అవగాహన, ఓటు ప్రాముఖ్యత తదితర వివరాలు చేపడుతున్నట్టు అధికారులు వివరించగా, మరింత అవగాహన కల్పించాల్సిందిగా వారికి సూచించారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్స్‌ను ఇంటింటికీ వెళ్ళి ఇప్పటి వరకు సేకరించిన వివరాలు తదితర అంశాలపై చర్చించి చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు 2,419 కాల్స్ వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ ఫిర్యాదులను పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద ఉండే అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో పీవోలు, ఏపీవోలకు శిక్షణా తరగతులు, అవసరమైన పోలింగ్ సిబ్బంది ఉన్నారా..? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల రోజు వెబ్ క్యాస్టింగ్ చేయడానికి అవగాహన ఉన్న సిబ్బందిని నియమించుకునేలా ఇప్పటి నుంచే అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఫారం 12 డి కింద 80 ఏండ్లు పైబడ్డ, పీడబ్ల్యూడీ ఓటర్లకు ఇంటి వద్ద నుంచే ఓటు వేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో ముందుగా ఓటు వేసే సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఇంటి వద్ద నుంచే ఓటు వేసే సందర్భంలో అన్ని పార్టీల నాయకులకు సమాచారం ఇస్తామని చెప్పారు.

ప్రచారంలో దూసుకుపోతున్న బీఎల్ఆర్

- ఉప్పల్‌లో బీఎల్ఆర్‌కు కలిసొచ్చిన మౌత్‌టాక్
- అన్ని వర్గాల ఆదరణ, మద్దత్తుకు ప్రయత్నాలు,
- ప్రచారంలో దూసుకుపోతున్న బీఎల్ఆర్ అండ్ ఆర్ఎల్ఆర్ జోడి
- నిత్యం సమన్వయం చేస్తున్న ఇన్‌ఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి





నవతెలంగాణ-ఓయూ

ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. తన ప్రత్యర్థి అభ్య ర్థులు కంటే ముందే మెదటి జాబితాలో సీటు పొం దిన అయిన ఉన్న సమయాన్ని వచ్చిన అరు దైన అవకాశాన్ని అందిపుచ్చుకునే పనిలో పడ్డారు. ఇప్పటికే ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అయిన పాదయాత్ర పూర్తి చేసుకుని, పలు ప్రాంతాల్లో పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయలు సహితం ఓపెన్ చేసుకున్నారు. ఉదయం 7 నుండి రాత్రి పూట 10 గంటల వరకు బిజీబిజీగా ఎన్నికల ప్రచారంలో గడుపుతున్నారు.

సోషల్ మీడియాలలో విస్తృత ప్రచారం, పగలు ప్రచారం, రాత్రి మంతనాలు

లక్ష్మారెడ్డి ఉదయం నుంచి సాయంత్రం వరకు పాదయాత్ర చేస్తూ,రాత్రి పూట చేరికలు, పలు మంతనాలు జరుపుతున్నారు. వివిధ పార్టీల వారిని చేర్చుకునే ఇంకొందరిని ప్రసన్నం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. సామజిక మాధ్యమాల్లో వినూత్న రీతిలో, వివిధ వర్గాలను ఆకట్టునేలా ప్రభుత్వ చేసిన అభివృద్ధి మ్యానిపేస్టో ను వివరిస్తున్నారు.

కార్మిక, ప్రజా, మత పెద్దలతో భేటీలు: ఉప్పల్‌లో ఇండస్ట్రీయల్ ఏరియా ఎక్కువుగా ఉం డటంతో, ఇండస్ట్రీయల్ అధిపతులను, స్థానికంగా పనిచేస్తున్న కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులను కలుసుకున్నారు. వివిధ మతపెద్దలను, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులను, అపార్టుమెంట్స్ కార్యవర్గాన్ని, బస్తీల్లో పెద్దలను, యువజన సంఘలను, క్రీడాకారులను, వేరు వేరుగా కలిసి ఒక్కసారిగా అవకాశం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. వారికి వ్యక్తి గత హామీలు ఇస్తూ ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

కలిసొచ్చిన ఆర్ఎల్ఆర్ రాక..జోరుగా జోడిగా ప్రచారం

కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మరెడ్డి కాంగ్రెస్ నుండి సీటు ఆశించిన రాకపోవడంతో అయిన బీ ఆర్ఎస్‌లో సీఎం సమక్షంలో చేరిన సంగతి తెలిసిందే. దీనితో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అయిన రావడంతో అది కొంత బీఎల్ఆర్‌కు కలసి వచ్చే అవకాశం ఉందని స్థానికంగా అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇక నిత్యం బీఎల్ఆర్, ఆర్ఎల్ఆర్ జోడి కలసి ప్రచారం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి కొంతకాలంగా ప్రచారంలో

నాగోల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

నాగోల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి సందర్శిం చారు. ఈ సందర్భంగా ఔట్ పేషెంట్, ఎన్‌సీడీ (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్), ఏఎన్‌సీ (యాంటెనాటల్ కేర్), ఫార్మసీ, స్టాక్ రిజిస్టర్‌లు, వైద్య అధికారులు, సిబ్బందికి కొన్ని సూచనలను అందించారు. 1.ప్రభుత్వం అందించే ఆరోగ్య సంరక్షణ సేవలపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నంలో డాక్టర్ రఘునాథస్వామి చొరవ తీసుకుని యూపీహెచ్‌సీ పరిధిలో ఉన్న తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో సొంత రక్త నమూనాలు ఇచ్చారు. 2,నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ దగ్గరి పర్యవేక్షణ, ఎన్‌సీడీ నిర్ధారణ, నిర్వహణ కోసం అనుసరించాల్సిన ప్రమాణాలను తెలియజేయడం. 3.పోర్టల్‌లలో ఏఎన్‌సీ కేసుల సకాలంలో నవీకరణలు, అర్హులకు కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్‌ల పంపిణీ 4.ఓపీ, ఏఎన్‌సీ, ఎన్‌సీడీ స్క్రీనింగ్‌లు, నమూనా సేకరణలను మెరుగుపరచడానికి, టి-డయాగ్నోస్టిక్స్‌కు సమర్పించడానికి, సరైన రికార్డ్ కీపింగ్, ఆన్‌లైన్ అప్‌డేషన్‌లను నిర్ధారించడానికి సూచనలు చేశారు.

విజయవంతంగా కేటీఆర్‌రోడ్ షో

సికింద్రాబాద్‌లో కేటీఆర్‌కు ఘనస్వాగతం



నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావుకు సికింద్రాబాద్‌లో ఘన స్వాగతం లభి ంచింది. అడ్డగుట్ట నుంచి చిలకలగుడా వరకు శనివారం రాత్రిపూట నిర్వహించిన రోడ్ షో కు సికింద్రాబాద్ లోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చారు. అడ్డగుట్టలోని రియో పాయింట్, మైలారగడ్డ లోని ఎస్.వీ.ఎస్ చౌరస్తా వద్ద నిర్వహించిన బహిరంగ సభల్లో వాహనం నుంచి కే టీ ఆర్ ప్రసంగించారు. ఎం ఎల్ ఏ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ కు మద్దతుగానిర్వహించిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. బీ ఆర్ ఎస్ నేతలు, కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు స్వచంద్ధంగా తరలివచ్చి కేటీఆర్‌కు స్వాగతం పలికారు. పద్మారావు గౌడ్ తో పాటు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు లింగాని ప్రసన్న లక్ష్మి , సామల హేమ, రాసూరి సునీత, శైలజ లతో పాటు నేతలు కార్యకర్తలు, సుంకు రాం చందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

ఎన్నికల ఖర్చులపై తనిఖీ నిర్వహిస్తాం

రిటర్నింగ్ అధికారి వి.లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరా బాద్ నియోజక వర్గం నుంచి పో టీ చేస్తున్న అభ్య ర్థులు ఎన్ని కల సందర్భంగా చే స్తున్న ఖర్చుల వివరాలను పోలి ంగ్ తేదీ కంటే ముందుగా మూడు పర్యాయాలు తనిఖీ చేయిం చుకోవాలని రిటర్నింగ్ అధికారి వి.లక్ష్మీనా రాయణ శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఎన్నికల సం ఘం నిబంధనల మేరకు కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకుల ఆధ్వర్యంలో తనిఖీలకు ఈ నెల 20, 24, 29 తేదీల్లో ఏర్పాట్లు చేశారు. ఆయా తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఖర్చుల వివరాలను వ్యక్తిగతంగా లేదా ధ్రువీకరించిన ఏజెంటుతో అధి కారులకు అందజేయాలని సూచించారు.

పుస్తకమే ఒక ఆయుధం

- పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవంలో డీఈవో రోహిణి



నవతెలంగాణ- సిటీ బ్యూరో

ప్రపంచానికి పుస్తకమే ఒక ఆయుధం, విజ్ఞానం, క్రమ శిక్షణకు మారుపేరు అని హైద రాబాద్ విద్యాశాఖ అధికారిని ఆర్.రోహిణి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నవ తెలంగాణ బుక్ హౌస్(ఎస్వీకే) ఆధ్వర్యంలో శని వారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శ నకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభి ంచారు. డిఈవో మా ట్లాడుతూ ఒక మహాను భావుడు పుస్తకమే అస్త్ర భూషణం అని అన్నాడని గుర్తు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో అనేక పబ్లికేషన్లో జీవిత చరిత్రలు, సైంటిఫిక్ జీవిత చరిత్ర లు, కథలు, డిక్షన రీలు, ఇంగ్లీష్ నవలలు అనేక రకమైన పుస్తకాలు ఇక్కడ ఉన్నాయని చెప్పారు. అనం తరం కాసేపు పిల్లలతో ముచ్చట ించారు.బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు మంచి పేరు తీసుకురా వాలని, జీవితంలో ఉన్న త స్థాయిలో స్థిరపడాలని వారికి చెప్పారు. ఈ కార్యక్రమానికి నవతెలంగాణ పబ్లిషంగా హౌస్ జనరల్ మేనేజర్ వాసు, బిక్షమయ్య, ధనలక్ష్మి, సిద్దు, అస్మా బేగం, సత్యవతి, బుక్ హౌస్ ఇంచార్జ్ సుభాషిని, గోపీలు పాల్గొన్నారు. పుస్తకాలు అవస రమైన ఈనెం. ఫోన్ నెంను 9490099378ను సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ మానిఫెస్టోతో అన్నివర్గాలకు సమన్యాయం

సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

నవ తెలంగాణ-ఓయూ



కాంగ్రెస్ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు సమన్యాయం లభిస్తుంది అని సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లోని తార్నాక డివిజన్‌లో పాలపేట, వినోబా నగర్, పెద్ద నాలా, క్లాత్ మార్కెట్, బొడ్రాయి, గణేష్ నగర్, స్టేడియం ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదం సంతోష్ కుమార్ మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను ప్రజలు స్వాగతిస్తున్నారు అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ తేదీలతో సహా ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొ రేటర్ ఆదం ఉమాదేవి,ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్,అనిల్, అభి . షేక్, రవి, అమర్నాథ్,బ్రహ్మాజీ, గణేష్, వహీద్, షకీల్, వెన్ను నర్సింగ్, గంటా రాజు సాగర్, జయరాజు, గుంటి కృష్ణ, శాస్త్రి, పాల్గొన్నారు.

ఇక్కడ స్థిరపడిన వారంతా తెలంగాణ బిడ్డలే

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

రాష్ట్రం, భాష ఏదైనా ఇక్కడ స్థిరపడిన వారంతా తెలంగాణ బిడ్డలేనని సనత్ నగర్ ఎంఎల్ఏ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం రాత్రి మొండా మార్కె ట్‌లోని పాట్‌మారేట్‌లో పాట్‌మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివాలి సమ్మేళన్ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతో షంగా ఉన్నారన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. 50 సంవత్సరాలలో జర గని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు నాయకత్వం లో జరిగిందని వివరించారు. హైదరబాద్ నగ రం కూడా ఎంతో ఆభివృద్ధి చెంది దేశంలోని ప్రముఖ నగరాలలో ఒకటిగా నిలిచిందని చెప్పారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రోడ్ల అభివృద్ధి, నూ తన



ఫ్లైఓవర్‌లు, అండర్ పాస్‌ల నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరిం చారు. రాష్ట్రం లో అన్ని రకాల వనరులు, సౌకర్యాలు ఉన్న కారణంగా పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు అనేక సంస్థలు ముందుకొస్తున్నాయని, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తు న్నాయని వివరించారు. కేవలం ఎన్ని కల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. అభివృద్ధి, సం క్షేమ కార్యక్ర మాలు కొనసాగా లంటే బిఆర్ఎస్ పార్టీకి ఓట్లేసి గెలిపించాలని కోరారు. తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వస్తు న్న విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన తనను మరోసారి అత్యధిక మె జార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియో జక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, పాట్ మార్కెట్ జ్యూవె ల్లరీ అసోసియేషన్ అద్యక్షుడు అశోక్ సర్మాల్ జైన్, రాష్ట్ర పాన్ బ్రోకర్స్ ఆసోసియేషన్ అ్యా క్షుడు పర్సమాల్ రాక, జైన్ సేవా సంఘ్ అద్యక్షుడు యోగేష్ సింఘి, అగర్వాల్ సమాజ్ అద్యక్షుడు మనీష్ ఆగర్వాల్, మహేశ్ బ్యాంక్ ఛైర్మెన్ రమేష్ కుమార్ ఆగర్వాల్, గోల్డ్, బులియన్ ఫెడరేషన్ అద్యక్షుడు జగదీష్ ప్రసాద్ వర్మ, ఉత్తమ్ సింగ్ రాజ్ పురోహిత్, గులాబ్ సింగ్ రాజ్ పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేసి లాస్య నందితను గెలిపించాలి

మైనార్టీలతో హెూం మంత్రి సమావేశం

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా రాష్ట్ర హెూంమంత్రి మైనారిటీలతో శనివారం ఓల్డ్ ఏయిర్ పోర్టులో ఉన్న ఉన్న తెలంగాణ గార్డెన్స్‌లో సమావేశం నిర్వ హించారు. ఈ సభకు నియోజక వర్గానికి చెందిన వందలాది మంది ముస్లింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మహమ్మద్ అలీ మాట్లాడుతూ కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితను భారీ మెజార్టీతో గెలిపించాలని, ఇతర పార్టీల అభ్యర్థికి ఓటు వేస్తే అభివృద్ధి వెనక్కి పోతుందన్నారు. కెసిఆర్ ద్వారానే ఇప్పటివరకు అనేక అభివృద్ధి కార్య క్రమాలు రాష్ట్రంలో జరిగాయని ఆయన వివరించారు. మూడోసారి కూడా కేటీఆర్ ముఖ్య మంత్రి అయితే రాష్ట్రం ఇంకా బంగారు తెలంగాణగా మారుతుందని పేర్కొన్నారు. అలాగే అభ్యర్థి లాస్య నందిత మాట్లా డుతూ తన తండ్రి సాయన్న మాదిరిగానే తాను కూడా నియోజక వర్గానికి అభివృద్ధి పనులు చేస్తానని తనకు ఒక అవకాశం ఇవ్వాలని ముస్లిం సోదరులకు కోరారు. కార్యక్రమంలో పాల్గొని సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటిలో సమస్యలు వుంటే వెంటనే పరి ష్కరిస్తానని రెసిడెన్షియల్ ఉప్పల్ నియోజక వర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం హబ్సిగూడ డివిజన్ ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటి రెసిడెన్షి యల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఉప్ప ల్ నియోజకవర్గం బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్‌లో చాంద్‌భాషా అధ్యక్షులుగా ఏర్పాటు చేసిన సమా వేశంలో బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, బి.విచారి, పసుల ప్రభా కర్‌రెడ్డి, సోమిరెడ్డి, హను మంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సంజయ్ జెన్, సురేంధర్ రెడ్డి, గణపతి తదితరులు పాల్గొని బండారు లక్ష్మారెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం వారు సాను కూలంగా స్పందించిన రెసిడెన్సి వాసులు తమ పూర్తి మద్దతు ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ గడిచిన 9 ఏళ్లలో రాష్ట్రం ఎంత అభివృద్ధి పథంలో నిలిచింది అన్నది అం దరికీ తెలిసిన విషయమ న్నారు.ఈ ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పంపిణీ చేస్తూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెసిడెన్సి వాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం : కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట్



ఉద్యోగాల భర్తీ సహా ఉపాధి కల్పనలో విఫలమైన బీఆర్ఎస్ ప్రభు త్వం రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసగించిందని సనత్‌నగర్ నియో జకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ ప్రకటన తేదీలను ముందే ప్రకటించినా ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో సనత్ నగర్ డివిజన్‌లోని ఎస్ఆర్‌టీ కాలనీలో డాక్టర్ కోటా నీలిమ ఇం టింటి ప్రచా రం నిర్వహించారు. కోటా నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో చూసి ప్రజలు ఎంతో సంతోష స్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. పడుకో బలహీన వర్గాల అభ్యున్నతికి మేనిఫెస్టో పెద్దపీట వేసిందని ప్రకటించారు. మేనిఫెస్టో కమిటీ సభ్యురాలిగా తన అనేక సూచనలను మేనిఫెస్టోలో తెలిపారు. నగరం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను మేనిఫె స్టోలో పొందుపరిచిన ట్లు తెలిపారు. రాంగోపాల్ పేట్ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్, సురేష్, ఉషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా డాక్టర్ కోటా నీలిమ పాల్గొని మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు గల వ్యక్తులకు ఇంటి పన్నులలో రాహితి ఉంటుందని ప్రకటించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | నవంబర్ 19 2023 | www.navatelangana.com

న్యాయవాదుల సంక్షేమానికి కాంగ్రెస్ అభయ హస్తం హర్షణీయం

-కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ మెంబర్, హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో న్యాయవాదుల సంక్షేమానికి తీసుకొచ్చిన 'అభయ హస్తం' హర్షణీయమని కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ మెంబర్, హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామన్నారు. ఐదేండ్లలోపు ప్రాక్టీసింగ్ చేసిన జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5వేల గౌరవ భృతి ప్రకటించారని తెలిపారు. యువ న్యాయవాదులకు ప్రత్యేక ఇన్‌స్టిట్యూట్ ద్వారా శిక్షణ ఇచ్చి బార్ కౌన్సిల్‌కు ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.100 కోట్లు కేటాయించడం హర్షనీయమన్నారు. న్యాయవాదులకు బీమా కింద రూ.5లక్షలు, న్యాయవాదులకు, వారి కుటుంబ సభ్యులకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ చేస్తున్నారు అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ న్యాయవాదులకు జీపీ (గవర్నమెంట్ ప్లీడరు), పీపీ (పబ్లిక్ ప్రోసిక్యూటర్,) ఏజీపీలుగా సమాన అవకాశాలు కల్పిస్తాం అని ప్రకటించినట్టు తెలిపారు. 41 సీఆర్‌పీసీలో సవరణలు తీసుకొచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ప్రాక్టీసింగ్ న్యాయవాదికి ఇండ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి అభయ హస్తం మేనిఫెస్టో రిలీజ్ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సొంత ఇంటి కలను నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్ సర్కార్‌దే

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట

పేద ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని సనత్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం బన్సీలాల్ పేట డివిజన్ లోని పొట్టి శ్రీరాములు నగర్, జీవైఆర్ కాంపౌండ్ డబుల్ బెడ్ రూమ్ కాలనీల వాసులు, గాంధీ నగర్ కమిటీ హాల్ లో గాంధీ నగర్ వాసు లతో, సోమప్ప మఠంలో, అబిటేట్ అలైట్ అపార్ట్ మెంట్‌లో, అరుణ్ జ్యోతి కాలనీ, దేవీ నగర్ లలో ఏర్పాటు చేసిన సమావేశాలలో పాల్గొన్నారు. అనంతరం సీసీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సౌకర్యాలు లేక ఇరుకైన ఇండ్లలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచనల మేరకు ప్రభు త్వం అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చిందని తెలిపారు. సనత్ నగర్ నియోజకవర్గంలో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి చేశామని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజ లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ వస్తు న్న విషయాన్ని గుర్తు చేశారు. నియో జకవర్గం మరింత అభివృద్ధి చేసేం దుకు మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ కుర్మ హేమలత, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేషన్ రాజు, నాయకులు రమణ, ప్రేమ్, అబ్బాస్, రజాక్, అపార్ట్ మెంట్ అధ్యక్షులు చంద్రశేఖర్, సెక్రెటరీ మహేందర్ ఉన్నారు.

బహుజనుల అస్తిత్వాన్ని నిలబెట్టిన నవల పరంపర

పుస్తకావిష్కరణలో వక్తలు



నవతెలంగాణ - ముషీరాబాద్

బహుజనుల అస్తిత్వాన్ని నిలబెట్టిన శిరం శెట్టి కాంతారావు రచించిన పరంపర అనే నవల అని వక్తలు అన్నారు. కవి శీరం శెట్టి కాంతారావు రచించిన పరంపర అనే నవలను బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభాధ్యక్షులు డాక్టర్ ఎస్ రఘు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, విశిష్టతిథులుగా డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ జ్వలిత, మండల సుబ్బారావు, డాక్టర్ వి శంకర్, నవల పరిచయం, ఆత్మీయ అతిథులు దుండెం మల్లేశం దుండెం లక్ష్మణ్, బొల్ల ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జూలూరు గౌరీ శంకర్ మాట్లా డుతూ. ప్రపంచంలో ఏ దేశంలో లేని కుల వ్యవస్థ మన దేశంలో ఉన్నదన్నారు. కంచరం వృత్తిమీద ఇప్పటివరకు ఎటువంటి నవలలు రచించలేదని ఆ లోటును శిరం శెట్టి కాంతారావు తన నవలతో పూర్తి చేశారన్నారు. బహుజనుల అస్తిత్వాన్ని నిలబెట్టే నవల పరంపర నవల అని తెలిపారు. విశ్వకర్మల మీద వృత్తిమీద వచ్చిన మొట్టమొదటి నవల లేదని అన్నారు. ఈ నవలకు తెలంగాణ సాహిత్య అకాడమీ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి నవలలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు ఈ పుస్తకావిష్కరణ కవులు రచయితలు సాహితి ప్రియులు పాల్గొన్నారు

ప్రచారంలో దూసుకుపోతున్న బీఎల్ఆర్

(మొదటిపేజీ తరువాయి)

దూరంగా ఉన్నారు. అయిన సీఎం ఆదేశాల మేరకు బీఎల్ఆర్ కు మద్దతుగా ఉన్నారు. వీరిని ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి చైర్మెన్ రావుల శ్రీధర్‌రెడ్డి నిత్యం సమన్వయం చేసుకుంటూ సూచనలు సల హాలు చేస్తున్న వ్యూహాలు యోచిస్తున్నారు. ఒకవైపు మంత్రి హరీష్‌రావు ఆశీర్వాదం, ఇంకొక వైపు ఆర్థికంగా ఉన్న బీఎల్ఆర్ ఇటు నేతలను, కార్యకర్తలను, సమన్వయం చేసుకుంటూ అసంతృప్తి ఉన్న వారిని బుజ్జగిస్తు, ఎలాగైన గెలిసి తీరాలన్న దిశగా ఉన్న అవకాశాలను సద్వి నియోగం చేసుకుంటూ అడుగులు వేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి పరిచయాలు, మరోవైపు ఉప్పల్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఎల్ఆర్ గెలుపు అంటూ జోరుగా టాక్ రావడం కొంత ఆయనకు కలిసివ వచ్చిన అంశమని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు.

'కామినేని'లో ప్రొస్టేట్ హెల్త్ క్యాంపెయిన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రొస్టేట్ క్యాన్సర్ చోటు చేసుకునే అవకాశం, ప్రమాదకరమైన పెరుగుదల, సమగ్ర ఆరోగ్య సంరక్షణ అవగాహన అవసరం, ఆవశ్యకతను జోడిస్తోంది. ఈ తీవ్రమైన ఆందోళనలను పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా కామినేని హాస్పిటల్స్ పురుషులను వారి మానసిక క్షేమానికి ప్రాధాన్యతనివ్వాలిందిగా ప్రోత్సహించే ప్రచారాన్ని ప్రారంభించడంలో ముందుంది. ప్రొస్టేట్ క్యాన్సర్ పెరుగుదల గురించి అవగాహన కల్పిస్తోంది. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం నవంబర్ 19న, మేం ప్రొస్టేట్ హెల్త్ చెకప్ ప్యాకేజీని రూ.4140కు బదులుగా కేవలం రూ.1299లకు అందిస్తున్నారు. ఈ ప్రొస్టేట్ హెల్త్ ప్యాకేజీ ప్రొస్టేట్ కేన్సర్ సంబంధిత సమస్యల గుర్తింపు మాత్రమే గాకుండా అంతకు మించి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. సీనియర్ క్రియేటినిన్, పీఎస్ఏ, యూఎస్ జి, సియుఇతో సహా నిపుణుల సంప్రదింపులతో పాటు, ఇది యూరోఫ్లోమెట్రీ టెస్ట్, ఎత్తు, బరువు, బీపీ చెకప్ వంటి ఉద్యోగ సంబంధిత ఒత్తిడికి సంబంధించిన కీలకమైన ఆరోగ్య తనిఖీలను కూడా కలిగి ఉంటుంది. ఈ పరిమిత ఆఫర్ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 31 వరకు ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్స్‌లోని సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ వి.విష్ణు వర్ధన రెడ్డి మాట్లాడుతూ "ప్రొస్టేట్ క్యాన్సర్ పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు సాధారణ స్క్రీనింగ్స్, సమగ్ర ఆరోగ్య చర్చల ప్రాముఖ్యత ఎంతగానో ఉంటుంది. భౌతిక అంశాలకు మించి, ప్రొస్టేట్ క్యాన్సర్ నిర్ధారణ మానసిక, భావోద్వేగ నష్టాన్ని గుర్తించడం చాలా కీలకం. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఒక సహాయక నెట్‌వర్క్‌ను, మానసిక స్థితిస్థాపకత, బాగా సమాచారం ఉన్న విధానం చాలా అవసరం. ప్రొస్టేట్ క్యాన్సర్ సంరక్షణ సమగ్ర విధానం కోసం వనరులను కల్పిద్దాం" అని అన్నారు. ప్రొస్టేట్ క్యాన్సర్ కల్పించే శారీరక బాధను మించి, మానసిక శ్రేయస్సును తీవ్రంగా ప్రభావితం చేస్తుంది". అని కామినేని హాస్పిటల్స్‌లోని సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ మార్గ అన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ - జూబ్లీహిల్స్.

జవహర్‌నగర్‌లోని అమీర్‌పేటలో నెంబర్ వన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్సు-సమా జం-శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై శనివారం జన విజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ కమిటీ ఆధ్వ ర్యంలో ఒక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ కమిటీ సెక్రటరీ ఎం. రవీంద్ర బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీ య దృక్పథం ప్రచారం - ప్రగతికి తొలి మెట్టు ప్రశ్న" గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సం దర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రొ బి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో శాస్త్రరంగాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచు కోవాల న్నారు. సైన్స్ మన జీవన గమనానికి గమ్యంకు దోహద పడుతుందన్నారు. సైన్స్ ఆవశ్యకతను వివరిస్తూ శాస్త్రీయ దృక్పథానికి అందరూ ఆపాదిస్తూ ప్రకృతి గురించిన, సమాజాన్ని గురించిన నియమాలను అవగా హన చేసుకోవడం, సైన్స్ సంబంధించిన వాస్త వాలను, అనుభవాల ద్వారాను పిల్లలకు సృజాత్మకతను పెంపొందించే విధంగా, ప్రయోగాలు ద్వారా తెలుసుకోవాలని కోరారు. స్కూల్ ఇన్‌చార్జి సింహచలం మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక విద్యార్థుల కోసం నిరం తరం మంచి కార్యక్రమాలు చేస్తూ సమాజానికి దోహదన్నారు. జెవివి చేస్తున్న కృషిని ఏకకంఠంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జోన్ నాయకులు ఎం రవీంద్రబాబు గరికపాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రహమత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ తరుపున హైదరాబాద్ నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రహమ్మాత్ నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ భవాని శంకర్, సీఎన్ రెడ్డి శనివారం ఎస్పీఆర్ హిల్స్ ప్రచారం నిర్వహించారు. నాయకులకు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. టి.అంజ య్యనగర్, మహాత్మనగర్, ఇందిరానగర్ ఫేస్-1, ఫేస్-2, హబీబ్ ఫాతిమా నగర్-2 బస్తి నాయ కులు అండాలు, శివ, జేపీ జ్ఞానేశ్వర్,వి.యాదయ్య, ఎంతరి అనంతయ్య తదితరులు పాల్గొన్నారు. పలు వీధుల్లో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో నృత్యం చేస్తూ 6గ్యారంటీలను వివరిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. బస్తీల్లో నిర్వహించిన ప్రచారానికి స్థానికుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీల్లో పీడీలను నియమించాలని వినతి

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీలో అనుబంధ కాలేజీలలో తప్పని సరిగా ప్రతి డిగ్రీ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్స్, పీడీలను నియమిం చాలని ఓయూ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఇంటర్ యూనివర్సిటీ టోర్న మెంట్ (ఐయటి), మీటింగ్ నిర్వహించి వారికి ఐయటి పందు రిలీజ్ చేసి క్రీడాకారులకు టీఏ, డీఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్తగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ముందుగానే కోర్సు ఫీజు చెల్లించాలని వారిని ఇబ్బందులకు గురి చేయడం జరుగు తుంది. దీనిపై చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్‌కి ఫిర్యాదు చేశారు. ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చాగంటి రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నాగరాజుగౌడ్ వైస్ ప్రెసిడెంట్ ఆకవల్లి మహేందర్ ఓయూ అధ్యక్షుడు గణేష్ ప్రవీణ్ రెడ్డి గోపి నాయక్ మహేష్ నాయక్ ఎస్ఎస్ఎఫ్ టీమ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

"రండి... రండి... రండి" కారు గుర్తుకు ఓటెయ్యండి

- వివేకన్నను గెలిపిద్దాం" పాట ఆవిష్కరణ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం. ఎస్. వాసు సమర్పణలో గాయకుడు గజల్ వినోద్ రూపొందించిన "రండి... రండి... రండి... కారు గుర్తుకు ఓటేద్దాం ...వివేకన్నను గెలిపిద్దాం" పాటను ఎమ్మెల్యే కేపీ వివేకానంద శనివారం ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సార్ నాయక్ నగర్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్, హెచ్ఎంటి సుబ్బారావు, అడప శేషు, పి. రామకృష్ణ, వి. ఆంజనేయులు, ఎస్వీఎన్ చారి, సత్యనారాయణ, శ్రీనివాస్, ఏ. వెంకటరత్నం, వీఎస్ఎన్ మూర్తి, రంగా, రాధాకృష్ణ, అనూక్, మారుతి నాయుడు, బాబీ తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి ప్రపంచ కప్ భారత్ దే!



- త్రివేణి పాఠశాల విద్యార్థులు, అధ్యాపక బృందం
- భారత జట్టు విజయాన్ని ఆకాంక్షిస్తూ విద్యార్థుల ర్యాలీ
- విద్యార్థుల సంతకాల సేకరణ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ముచ్చటగా మూడోసారి ప్రపంచకప్ భారతదే నంటూ శనివారం చింతల్ బ్రాంచ్ త్రివేణి పాఠశాల విద్యార్థులు ,అధ్యాపక బృందం పాఠశాల నుండి ఐడీపీఎల్ చౌరస్తా వరకు ప్లకార్డులు, జాతీయ జెండాలు పట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులచే సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు బూమ్ బూమ్ బూమ్ రా, కింగ్ ఇస్ కోహ్లీ, హిట్ హిట్ రోహిత్, లాయేగా లాయేగా వరల్డ్ కప్ లాయేగా నినాదాలతో పరిసర ప్రాంతాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు మాట్లాడుతూ భారత్ టీం ప్రపంచకప్ గెలవాలని 140 కోట్ల మంది భారతీయులు ఎదురుచూస్తున్నారని ఆ క్షణాలు ఆదివారం నాటి మ్యాచ్‌తో నిజమవ్వాలని త్రివేణి సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆకాంక్షిస్తు వేయికళ్లతో చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఓ వెంకట్రావు, సెంట్రల్ ప్రైమరీ ఇంచార్జ్ అర్చన ఠాకూర్, కిడ్స్ ప్రిన్సిపల్ నలిని , ఇన్‌చార్జ్ క్రాంతి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భారత్ క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచి రావాలి



- నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్ ఎం.ఇందిరా రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భారత్ క్రికెట్ జట్టు ప్రపంచకప్‌తో గెలిచి రావాలని నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్, కరస్పాండెంట్ మలిరెడ్డి ఇందిరా రవీందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు భారత విజయాన్ని ఆకాంక్షిస్తూ శనివారం నవజ్యోతి స్కూల్ నుండి ఐడిపిఎల్ చౌరస్తా వరకు ప్లకార్డులు, జాతీయ జెండాలు పట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బూమ్ బూమ్ బూమ్ రా, కింగ్ ఇస్ కోహ్లీ, హిట్ హిట్ రోహిత్, లాయేగా లాయేగా వరల్డ్ కప్ లాయేగా జయహెూ భారత్ ,జయ జయహెూ భారత్ అంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంగారులపై విరుచుకుపడి ఓడించి ముచ్చటగా మూడోసారి భారత్ టీం ప్రపంచకప్ గెలవాలని 140 కోట్ల మంది భారతీయులు ఎదురుచూస్తున్నారని ఆ క్షణాలు ఆదివారం నాటి మ్యాచ్ తో నిజమవ్వాలని నవజ్యోతి సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఆదిత్య కృష్ణ, రూపాంజలి, ఇంచార్జ్ మారుతి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట గోవిందరాజస్వామి దేవస్థానం అర్చకులు నరహరి స్వామి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తులసిమాలతో సత్కరించారు.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మూడవసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం



- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఎన్నికల సమయం బీజేపీ, కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ తో కలిసి రామచంద్రయ్య కాలనీ, వెంకటాపురంలో ఎన్నికల ప్రచారం చేశారు. కాలనీ వాసులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ..కారు గుర్తు కు ఓటు వేసి తనను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే మీకు అందరికీ అందు బాటులో ఉంటూ, మల్కాజిగిరి నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హమీ నిచ్చారు. అలాగే మీ ఏరియాలో అభివృద్ధి పనులను చేయటంలో వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : మల్కాజిగిరిలో మూడోసారి ముచ్చటగా బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ బ్యాంక్ కాలనీ రాజా నగర్ రాజా శ్రీనివాస నగర్ తదితర ప్రాంతాలలో ఆమె మల్కాజ్గిరి సర్కిల్ టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ ఆర్ జితేందర్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు రానున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మల్కాజ్గిరిలో ముచ్చటగా మూడోసారి టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ కిట్టు మరియు కన్నా మల్లేష్ యాదవ్ లక్ష్మణ్ యాదవ్ బాచు సతీష్ అంజి యాదవ్ సాయి రెడ్డి భాగ్యవతి కోల లీల తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీనే గెలి పించాలని మల్కాజిగిరి నియోజకవర్గ ఎన్నికల ఇన్ ఛార్జీ,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కోరారు. శనివారం ఆయన, ఎంబీసీ చైర్మెన్ శ్రీధర్‌తో కలిసి బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి మర్రిరాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్‌లో పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: అభివృద్ధి, సంక్షేమ ఫలాల కోసం ఈ నెల 30 వ తేదీ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజక వర్గం అభ్యర్థి మర్రి రాజ శేఖర్ రెడ్డిని అత్యధిక మెజారి టీతో గెలిపించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం ఆమె, డివిజన్ పరిధిలోని ఎంఈ ఎస్ కాలనీ, రంగదామన గర్ కాలనీ, కిష్టమ్మ ఎన్ క్లేవ్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ ఎన్ని కల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే, డివిజన్‌లో అసంపూర్తిగా మిగిలిన పనులన్నీ పూర్తి చేసుకో వచ్చునన్నారు. కేసీఆర్ నాయకత్వంలోముచ్చటగా మూడోసారి తెలంగాణ ప్రభుత్వం వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కష్టించి పని చేయాలని కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాకాల రవీందర్, సూర్య ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, చంద్రశేఖర్ లోకేష్, సుధా కర్ రెడ్డి, రాధ, శిరీష, వీణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి : ప్రజల కోసం, ప్రజా సేవ చేసే నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డిని మీ బిడ్డగా ఆశీర్వదించి, ఒకసారి అవకాశం ఇవ్వాలని మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి కోరారు. మల్కాజిగిరి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మల్కాజిగిరి నుండి ఆనంద్ బాగ్ వరకు ఉన్న చికెన్ షాప్ లకు వెళ్లి కరపత్రాల పంపిణీ చేసి, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మరి మమతారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అభివృద్ధితోపాటు, అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, మరిన్ని సంక్షేమ పథకాల అమలు పరిచేందుకు రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి రాజు, రాజేష్, యాప్రాల్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యేను కలిసిన నియోజకవర్గ ప్రజలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు శనివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. తమ కాలనీ లలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని,వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యే కి వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం



- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా, కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కాలనీలలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ విప్ గాంధీ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో,అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో, శేరిలింగంపల్లి నియోజకవర్గంను అభివృద్ధి చేశామని తెలిపారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ నాయకత్వంలో, రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీ రామరక్ష అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలి



- ఫౌండర్, చైర్మెన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్

నవతెలంగాణ-నేరేడ్‌మేట్

కొత్తగా కాలేజీలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు సీనియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని హెలెన్ కిల్లర్స్ కాలేజి ఫౌండర్, చైర్మెన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ అన్నారు. శనివారం హెలెన్ కిల్లర్స్ డిగ్రీ కాలేజ్‌లో ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జె. అంజయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ఫౌండర్, చైర్మెన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కొత్తగా అడ్మిషన్లు తీసుకున్నా విద్యార్థులు సీనియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చదువుతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అందుకు సరిపడా కంప్యూటర్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతు విద్యార్థులు చదువుతో పాటు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం, ఉన్నత విలువలతో తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుక రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రమీల ఖాన్, అన్ని విభాగాల హెచ్ఒడిలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్, సాయిబాబా నగర్, పుష్పగిరి నగర్ బస్తీలలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, కేపీ వివేకానంద్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, డీ.ఎఫ్.సీ.ఎస్ చైర్మెన్ మన్నె రాజు కార్యకర్తలతో కలిసి శనివారం ఇంటింటి ప్రచార నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులు ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కె.పి. వివేకానందునిని భారీ మెజారిటీతో గెలిపంచాలని కోరారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగానికి పెద్ద పీట : ఎమ్మెల్యే



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గత ప్రభుత్వాల హాయంలో పవర్ లేని లీడర్ల పాలనలో విద్యుత్ హాలిడేలు ఉండేవని, నేడు పవర్ ఫుల్ లీడర్ పాలనలో నిరంతరం 24 గంటల విద్యుత్‌తో జిగేలుమంటున్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేశారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీనగర్‌లోని సామ్రాట్ ఫంక్షన్ హాల్‌లో గాంధీనగర్ ఇండస్ట్రియల్ సంఘం (ఐలా) ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పారిశ్రామిక వాడల్లో పవర్ హాలిడేలతో పరిశ్రమలు మూతపడగా కార్మికులు రోడ్డున పడేవారని ఆర్థిక ఇబ్బందులలో చిక్కుకొని ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని కానీ ప్రస్తుతం బీఆర్ఎస్ పాలనలో 24 గంటల విద్యుత్ సరఫరాతో ప్రతి ఒక్క కార్మికుడి, పరిశ్రమల యాజమాన్యాల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతుండగా పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి పారదర్శక పాలనతో ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు అవ్వాలంటే ముచ్చటగా మూడవసారి బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపించి హ్యాట్రిక్ విజయంతో సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ ఐలా చైర్మెన్ వెంకట రాజం, గాంధీనగర్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు, పవర్ టెక్ పరిశ్రమ అధినేత పైడిపల్లి స్వామిగౌడ్, తెలంగాణ ఇండస్ట్రియల్ పారిశ్రామిక సమాఖ్య అధ్యక్షులు కే. సుధీర్ రెడ్డి, ఎర్వ శంకరయ్య, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 9వ డివిజన్లోని భవ్యాస్ ఆనందంలో శనివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గత తొమ్మిదిన్నరేండ్ల కాలంలో నిజాంపేట్ కార్పొరేషన్‌ను అందరి సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేందుకు మరో మారు ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా 9వ డివిజన్ కార్పొరేటర్ రజితా రవికాంత్ ఆధ్వర్యంలో టీడీపీ, బీజేపీ, పార్టీలకు చెందిన పలువురు నాయకులు, మహిళలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు : అడుసుమిల్లి శశికాంత్ చౌదరి, ఫణీంద్ర చౌదరి, కమ్మ శ్రీనివాస్ చౌదరి, ఆపుంగి శివరాం, రాజేశ్వరి రెడ్డి, సీత, వైశాలి, శశికళ, ఝాన్సీ, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 9వ డివిజన్ కార్పొరేటర్ రజిత రవికాంత్, స్థానిక డివిజన్ ఆయా కాలనీ అసోసియేషన్ సభ్యులు,అధ్యక్షులు పాల్గొన్నారు.



బండి రమేష్ శనివారం పాదయాత్ర నిర్వహించారు



నవతెలంగాణ-బాలానగర్ /కూకట్‌పల్లి

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్‌లో స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, సీనియర్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరావు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆడ పిల్ల పెళ్లికి లక్ష రూపాయలతో తులం బంగారం పెండ్లి పందిట్లోనే ఇస్తుందని, విద్యార్థులకు 15 శాతం బడ్జెట్‌లోనే కేటాయిస్తుందన్నారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి అబ్దుల్ వారి టీమ్ తో సహా 25 మంది యువ వికాస్ పథకానికి ఆకర్షితులమై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని నిర్ణయించు న్నామని తెలిపారు. అనంతరం వారికి బండి రమేష్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి జరగాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని సీపీఐ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకట్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్, కృష్ణ తదితర మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి



కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఈ గేటెడ్ కమ్యూనిటీల సమస్యలు తీర్చడానికి కాంగ్రెస్ పార్టీనే అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. శనివారం అల్లాపుర్ డివిజన్ గాయత్రి నగర్ తులసి నగర్ లక్ష్మి నగర్ బోరబండ వివిధ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ సత్యం శ్రీ రంగం, సీనియర్ నాయకులు గోట్టు ముక్కల వెంకటేశ్వరావు తుము వేణు, విఠల్ రెడ్డి పలువురు నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం హైదరాబాద్ గేటెడ్ కమ్యూనిటీ లో మంచి నాణ్యమైన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మీ నమ్మకానికి నేను వమ్ము చెయ్యను అని మాట ఇస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ, మహిళా అధ్యక్షరాలు భారతమ్మ యూత్ ప్రెసిడెంట్ పల్లపు వేణు కనకయ్య, రమేష్, శ్రీనివాస్, భాస్కర్, నవీన్ మహిళా కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

విద్యార్థుల ఆరోగ్యంపై నీలిమ హాస్పిటల్ ప్రత్యేక శ్రద్ధ



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రతీ విద్యార్థి ఆరోగ్యం పట్ల నీలిమ హాస్పిటల్ ఎంతో శ్రద్ధ వహిస్తుందని హాస్పిటల్ సీఈవో నీలిమ తెలిపారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ నగర్ కేంద్రీయ విద్యాలయంలో శనివారం 600 మంది విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఈవో నీలిమ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులతో పాటు ప్రజలందరికీ నీలిమ హాస్పిటల్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తుందని తెలిపారు. క్యాంప్ నిర్వహించిన ప్రతి చోట 50శాతం రాయితో కార్డులు కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని ఆమె సూచించారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు

- ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని బీఆర్ఎస్ ఉప్పల్ పార్టీ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం సైనిక్ పురిలోని బండారి లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావనీమణిపాల్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ విడుదల చేసిన మ్యానిఫెస్టోతో ప్రజలకు ఏమాత్రం ఉపయోగ పడేది కాదన్నారు. యూత్ డిక్లరేషన్, మైనార్టీ డిక్లరేషన్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో కొండమీద కోతిని ఇస్తాను అన్నట్టు ఉందన్నారు. ఆరు గ్యారంటీలంటూ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి అమెరికాలో మూడు గంటలు కరెంట్ చాలనీ, ఇక్కడికి వచ్చి 5 గంటలు చాలు అంటున్నాడని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో చతుర్విప్లవం నడుస్తోందన్నారు. జూటా మాటలు చెప్పే పార్టీలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్ హయాంలో పారిశ్రామిక వాడలకు పవర్ హాలిడేలు ఇచ్చారన్నారు. తెలంగాణ వచ్చాక 24 గంటలు విద్యుత్ ఇస్తుండటంతో పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు అందరూ బాగుపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఇంగ్లీష్ మీడియంపై మాట్లాడుతున్నారని గాంధీ భవన్‌లో వారికి ఇంగ్లీష్ మీడియం క్లాసులు పెట్టాలని ఎద్దేవా చేశారు. పేద ప్రజల కోసం బీఆర్ఎస్ రూ.15 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అందిస్తుందన్నారు. ప్రభుత్వం హిందూ దేవాలయాలకు, పండగలకు కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. గంగా, జమున, తహజీబ్ తెలంగాణలో అమలులో ఉందన్నారు. వైద్యరంగంలో కేసీఆర్ కమిట్మెంట్‌తో పనిచేస్తున్నారని, బస్తీదవాఖానలు పెట్టి అన్ని రకాల ఆరోగ్య సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో మెట్రో విస్తరించిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, మెట్రో, విద్య, వైద్యం, విద్యుత్ ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ చేయడానికి ఇంకా ఏమీ లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను కాపీ కొడుతున్నాయని హేళన చేశారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని రావుల శ్రీధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

అధికార పార్టీకి అనుకూలంగా ఫ్లైయింగ్ స్క్వాడ్



- పార్క్ స్థలంలో బీఆర్ఎస్ సభపై పట్టింపు లేని వైనం
- కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

ఎన్నికలలో అన్ని వర్గాల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అధికారులు అధికార పార్టీపై కొద్దిగా ప్రేమ పూర్వకంగా చూస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ పీర్జాదీగూడ నగర పాలక సంస్థ పరిధిలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం సమావేశాన్ని పార్క్ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా సమావేశాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. దీనిపై ఫ్లైయింగ్ స్క్వాడ్ రత్నంరాజును వివరణ అడిగితే పార్క్ స్థలంలో సమావేశం ఏర్పాటుపై తమ వద్ద ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. అనుమతులు లేకుండా నిర్వహించిన సమావేశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నిస్తే తమ పరిధి కాదని ఎదైనా ఉంటే రిటర్నింగ్ అధికారిని అడగాలని ఉచిత సలహాలు ఇచ్చారని వాపోయారు. అదే అంశాన్ని కీసర ఆర్వోను అడిగితే తమ పరిధి కాదని మీ స్థానిక అధికారులను అడగాలని చెప్పడం చూస్తుంటే అధికారులు ఎవరి పక్షాన పనిచేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలి



- విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలి
- ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ కిరణ్
- సాక్రెడ్ హార్ట్ కాన్వెంట్ స్కూల్‌లో స్పోర్ట్స్ డే వేడుకలు

నవతెలంగాణ-బోడుప్పల్

విద్యార్థులు తెలంగాణ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ కిరణ్ కుమార్ అన్నారు. సాక్రెడ్ హార్ట్ కాన్వెంట్ స్కూల్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ డే వేడుకలకు, సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ సుందరి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రమ శిక్షణకు మారుపేరు సాక్రెడ్ హార్ట్ కాన్వెంట్ స్కూల్ అన్నారు. సాక్రెడ్ హార్ట్ కాన్వెంట్ స్కూల్‌లో విద్యను అభ్యసించడం విద్యార్థులు అదృష్టం అన్నారు. విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందిచ్చేలా కృషి చేస్తున్న అధ్యాపకులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.



బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు చర్లపల్లి డివిజన్‌లోని లక్ష్మీనగర్, లోకమాత, డీసీ కాలనీ, నేతాజీ నగర్‌లలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు.

నవతెలంగాణ-కాప్రా

బండారిని గెలుపునకు ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

కారు గుర్తుకు ఓటేసి ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని న్యూ నర్సింహనగర్ కాలనీలోని గడప గడపకూ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రత్యేకతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మధు ముదిరాజ్, రంగు ప్రసాద్‌గౌడ్, శ్రీనివాస్, వాసు, రమేష్ రాథోడ్, అంజి, మంజుల, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లో మన బస్తీ..మన బీఎల్ఆర్ కార్యక్రమం



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని జమ్మిగడ్డ ముత్యాలమ్మ దేవాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన మన బస్తీ, మన బీఎల్ఆర్ కార్యక్రమంలో ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, నాయకులు సోమశేఖర్‌రెడ్డి, పావనీరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమం అందాలనే తపనతో అనేక పథకాలను ప్రారంభించారని తెలిపారు. ప్రతీ బస్తీలో సీసీ రోడ్లు, డ్రయినేజీ, విద్యుదీకరణ, బస్తీ దవాఖానల ఏర్పాటు, మన బస్తీ మన బడి లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. ప్రతిపక్షాలు గొప్పలకు పోయి గ్యారెంటీలు ప్రకటిస్తున్నాయని చెప్పారు. కానీ వాళ్ల కుర్చీలకు, పదవులకు ముమ్ముందు తిప్పలు తప్పవనే విషయం మరచిపోతున్నారని గుర్తు చేశారు. వాళ్లు ప్రజలకు ఎలా గ్యారెంటీ ఇవ్వగలరని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కుమారస్వామి, మురళి పంతులు, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థ మనుగడే ప్రధాన లక్ష్యం కావాలి



- ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భీమ్‌రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

సంస్థ మనుగడే ప్రధాన లక్ష్యంగా ప్రతీ ఉద్యోగి విధి నిర్వహణను అంకిత భావంతో పని చేసి ప్రయాణికుల మన్ననలను పొందాలని ఆర్టీసీ సికింద్రాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎస్. భీమ్‌రెడ్డి (ఆపరేషన్) తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో టార్గెట్‌కు మించి ఎక్కువ ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు, ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు, విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన మెయింటెనెన్స్ సిబ్బంది, సూపర్ వైజర్లకు ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలకు చెందిన ఉద్యోగులను శాలువాలతో సన్మానించి నగదు పురస్కారాలతో పాటు ప్రగతి చక్ర అవార్డు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆర్టీసీ సంస్థపై ప్రయాణికులకు మరింత నమ్మకం కలిగించేలా విధి నిర్వహణ ఉండాలని సూచించారు. డిపో మేనేజర్ కే కవిత మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ పనితీరు, ఆదాయం పెంపొందించడంలో పోటీతత్వం పెరగాలన్నారు. ఆర్టీసీలో ప్రవేశ పెట్టిన గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ 100 రోజుల ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయటం ద్వారా సత్ఫలితాలు వచ్చినట్లు చెప్పారు. డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడకుండా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా బస్సులో నగలు, నగదు ఉన్న చేతి బ్యాగ్‌ను నిజాయితీగా ప్రయాణికురాలికి అందజేసిన కండక్టర్ మహాదేవిని, 30మంది డ్రైవర్, కండక్టర్, మెకానిక్ సిబ్బందికి ప్రగతి చక్ర అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సాయి సుబ్రహ్మణ్యం, ఎంప్లాయీస్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు శ్రీనివాస్, మహాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

బాలుడికి చికిత్స నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కీసర

దీపావళి రోజున ప్రమాదవశాత్తు చేతులు, ముఖం, కాలి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి బాలుడి కుటుంబ సభ్యులకు రూ.20వేలు అందజేసి మానవత్వం చాటుకున్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ధరణిలో నివాసం ఉంటున్న సున్నం శ్రీనివాస్ కుమారుడు సాయి వర్ధన్‌కు దీపావళి రోజున ప్రమాదవశాత్తు చేతులు, ముఖం కాలాయి. దీంతో సమీపంలోని ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. విషయం తెలుసుకున్న చైర్మెన్ చంద్రారెడ్డి బాలుడి కుంటుంబ సభ్యులకు రూ. 20వేలు అందజేశారు.

బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

సింగిరెడ్డి రామిరెడ్డి రాజీనామా



నవతెలంగాణ-ఘట్కేసర్

రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ చైర్మెన్ సింగిరెడ్డి రామిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రాజీనామా లేఖను బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌గౌడ్‌కు అందజేసినట్లు తెలిపారు. వ్యక్తిగత కారణాల వల్ల పార్టీ నుంచి వైదొలుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. తన అనుచరులతో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయాలను తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

"యోగాసనాలు ఆరోగ్యం"

అనే అంశంపై సెమినార్



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో "యోగాసనాలు ఆరోగ్యం" అనే అంశంపై కమలానగర్ ఆఫీసులో శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. యోగాసనాలు, శారీరక శ్రమ లేని సందర్భాల్లో శరీరం ఆరోగ్యంగా నిలుపుకోవడానికి ఆసనాలు ఎంతో అవసరం అని, మానవుని ఆరోగ్య రక్షణకు కావలసిన వాటిని స్వీకరించాలని అధ్యక్షులు యాదగిరి తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన రుక్కయ్య వివిధ ఆసనాలను వాటి ప్రాముఖ్యతను వివరించారు. తేలికపాటి ఆసనాలు అందరూ ఆచరించాలని కోరారు. రుక్కయ్య ప్రాక్టికల్‌గా వివిధ భంగిమలలో ఆసనాలను వేసి చూపించారు. దీనిని మత ప్రాతిపదికన చూడాల్సిన అవసరం లేదని ఆ భాగాలు ఉన్న వాటిని మనం వదిలివేసి మనిషికి కావాల్సిన ఆసనాలు మాత్రమే ఆచరించాలని చెప్పారు. బొమ్మగాని సోమయ్య మాట్లాడుతూ.. ఈ ఆసనాల ప్రక్రియ రుక్కయ్య బాగా చేశారని తెలిపారు. అతను నా తమ్ముడు అయినందుకు గర్విస్తున్నాని పేర్కొన్నారు. కోమటి రవి మాట్లాడుతూ.. రుక్కయ్య చేసిన ఆసనాలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. ఏవి రావు మాట్లాడుతూ.. ఆసనాలు జీవితానికి చాలా అవసరం అని చెప్పారు. కార్యక్రమంలో ప్రసాద్ బాబు, శివరామకృష్ణ, శివన్నారాయణ, గోపి, శారద, జయరాజ్, చందన్ రాజు, రాజమల్లు, శ్రీనివాసరావు, ఆదర్శ ప్రసాద్, నాగయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నకు బాయ్ చెప్పేందుకు వెళ్లి.. అనంతలోకాలకు వెళ్లిన చిన్నారి

- పాఠశాల బస్సు కింది పడి చిన్నారి మృతి
- జవహర్‌నగర్‌లో ఘటన



భవ్యశ్రీ (ఫైల్)

నవతెలంగాణ-జవహర్‌నగర్

పాఠశాలకు వెళ్తున్న అన్నకు బాయ్ చెప్పేందుకు తల్లి వెంట వెళ్లిన చిన్నారి అదే పాఠశాల బస్సు కింది పడి మృతి చెందింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. కార్పొరేషన్‌లోని ఎక్స సర్వీస్ కాలనీలో పెద్దినేని గణేశ్, భార్య పావని, కుమారుడు రిషిక్, కుమార్తె భవ్యశ్రీతో కలిసి నివాసముంటున్నారు. గణేశ్ ఆర్మీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రిషిక్ జవహర్ నగర్‌లోని రచన గ్రామర్ స్కూల్లో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ప్రతి రోజూ రిషిక్‌ను స్కూలు బస్సు ఎక్కించేందుకు తల్లి వెంట భవ్యశ్రీ (2) వచ్చేది. శనివారం ఉదయం రిషిక్‌ను స్కూలు బస్సు ఎక్కించేందుకు తల్లితో వచ్చి భవ్యశ్రీ ప్రమాదవశాత్తు అదే స్కూలు బస్సు చక్రాల కిందపడి మృతి చెందింది. తండ్రి గణేశ్ ఉద్యోగ రిత్యా రాజస్థాన్‌లో ఉన్నాడు. తల్లి ముందే బిడ్డ ప్రాణాలు పోవడంతో ఆమె దుఃఖాన్ని ఆపడం ఎవరి తరం కాలేదు. ఆనందనగర్ కాలనీలో విషాధయాయలు చోటుచేసుకున్నాయి.డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతోనే చిన్నారి ప్రాణాలు పోయాయని కాలనీవాసులు ఆరోపించారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అవకాశమిస్తే ప్రజా సమస్యలను పరిష్కరిస్తా

- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్





నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భవానీ నగర్‌లో 9వ వార్డు కార్నర్ మీటింగ్ నిర్వహించారు. రామలింగేశ్వర కాలనీలో 6వ వార్డు కార్నర్ మీటింగ్‌కు రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్‌తో కలిసి వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో నివాసం ఉండే స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చిందా? అని ప్రజలను అడిగారు. అత్యధిక బీసీ జనాభా ఉన్నా ఈ ప్రాంతంలో ఎంత మందికీ బీసీ బంధు ఇచ్చారని మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నించారు. పేదలందరూ ఉండే భవానీ నగర్ కాలనీకి ఒక్క ప్రభుత్వ పాఠశాల ఎందుకు తెలేదో చెప్పాలన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఓటు వేసి తనను గెలిపించాలన్నారు.కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ గోగుల సరితా వెంకటేష్, మాజీ సర్పంచ్ రామరం వెంకటేష్ గౌడ్, ప్రసాద్ గౌడ్, నర్సింహ్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి



- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్
- కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మ రుణం తీసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు చింతలపల్లి మండలం, లక్ష్మాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ నాగేశ్వర్, టీడీపీ సీనియర్ నాయకుడు భాస్కర్, నాయకులు మల్లేష్ యాదవ్, నరేష్ తదితరులు శనివారం నక్క ప్రభాకర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్‌కు మరోసారి అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అమ్ముకుంటాడని చెప్పారు. చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అభ్యర్థిని తోటకూర వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామీర్‌పేట మండల మాజీ వైస్ ఎంపీపీ వల్లపు లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు క్యాసారం అశోక్ చారి, వటెం శ్రీనివాస్, బాలేష్, బొండ్ల మోహన్, బోగ ఆనంద్, చింతల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో బయటపడ్డ అంతర్గత విభేదాలు

- కులం పేరుతో దూషించాడని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-కాప్రా

తనను కాంగ్రెస్ పార్టీలోని ఓ సీనియర్ నాయకుడు కులం పేరుతో దూషించాడని మేడ్చల్ దళిత విభాగం చైర్మెన్ పత్తి కుమార్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. బూతు కమిటీ మీటింగ్‌లో నాయకుల మధ్య ఉన్న విభేదాలతో ఒకరిని ఒకరు దూషించుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తుంటే ఉప్పల్ నియోజకవర్గంలోని నాయకుల్లో సఖ్యత లేదని ప్రజలు, ఓటర్లు అసహనానికి గురవుతున్నారు. ఇదే ఆసరాగా తీసుకున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇదే పరిస్థితి ఉంటుందని ప్రచారం చేస్తున్నారు. అధిష్టానం ఏమేరకు స్పందించి గ్రూపు తగాదాలను అరికడుతుందో వేచిచూడాలి.

ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని పార్టీ పెద్దల రాయబారం

కులం పేరుతో దూషించాడని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిపై కుషాయి గూడ పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ దళిత విభాగం చైర్మెన్ పత్తి కుమార్ చేసిన ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని పత్తి కుమార్‌తో పలువురు పార్టీ పెద్దలు రాయబారం నడుపుతున్నారు.

మంటను ఆర్పిన వ్యక్తికి సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అర్ధరాత్రి జరిగి అగ్ని ప్రమాదాన్ని నివారించడంలో సహకారాలు అందిం చడంతో పాటు సమయస్ఫూర్తిగా వ్యవహరించిన గోషామహల్‌కు చెందిన నర్సింగ్‌రావును నగర సీపీ సందీప్‌షాండిల్యా అభినందించారు. శనివారం సీపీ తెలిపిన వివరాల మేరకు షాహినాథ్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చాక్నివాడిలో శుక్రవారం 1:20 అర్ధరాత్రి పూసల మెటీరియల్ దుకాణంలో దుకాణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో దుకాణం యజమాని షాహినాథ్‌గంజ్ పోలీసులకు సమాచారం అందించారు. ఇదిలావుండగా అప్పటికే భారీ ఎత్తున ఎగిసిపడుతున్న మంటలు పక్కనే వున్న టింబర్ డిపోకు వ్యాపిస్తాయని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో జీఆర్ డైరీ ఫామ్‌లో పనిచేస్తున్న గోషామహల్‌కు చెందిన నర్సింగ్‌రావు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న సీపీ బంజారాహిల్స్ సీసీసీలోని తన చాంబర్‌లో నర్సింగ్‌రావును సన్మానించారు. కార్యక్రమంలో డీసీపీ కవితతోపాటు షా హినాథ్‌గంజ్ ఏసీపీ, ఎస్‌హెచ్‌వో, బ్లూకోర్ట్స్, పెట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
ఆదివారం నవంబర్ 19, 2023 www.navatelangana.com

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
OS.NO. 3409 OF 2019

BETWEEN:
Allu Sathaiah (Died Per Lrs) And Others ...PLAINTIFFS
AND
Mangali A. Balamma And Another .... DEFENDANATS

To
1. Santosha D/o Chinna Babaiah R/o 9-4-128, Tolichowki, Hyderbad.
2. Salochana D/o D/o Chinna Babai ahR/o 9-4-128, Tolichowki, Hyd.
....DEFENDANT No. 9 and 10

The Plaintiffs has filed the above suit for Declaration And Perpetual Injunction herein against you and the said matter is posted to 23.11.2023 for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //

Sd/-
S. NAGESH REDDY
ADVOCATE
101,102, Saai Priya
6-3-663/7/6,Jaffar Ali Bagah,
Somajiguda,
Hyderbad-500082

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT, AT HAYATHNAGAR
O.S.NO 865 OF 2023

Between:-
1. Akuthota Laxmana Swamy, S/o Late A.Balakistaiah Aged about 65 years, occ: Business.R/o H.No. 8-3-231/B-423, Srikrishnanagar, Beside Vasantha Hardware lane, Yousufguda,Hyderabad.
2. Akuthota Krishna Kumar, S/o A. Laxmana Chary Aged about 37 Years,Occ; Employee. Presently residing in USA. Rep by his Special Power of attorney, who is plaintiff No.1 herein
3. Akuthota Ranjith Kumar, S/o A. Laxmana Chary Aged about 35 Years,Occ; Employee. R/o H.No. 8-3-231/B-423, Srikrishnanagar, Beside Vasantha Hardware lane, Yousufguda, Hyderabad ....Plaintiffs
AND
1. T.Vishnu, S/o.T.Ramulu Aged about 36 Years, Occ; Business, R/o H.No.4-93, Anajpur Village, Abdullapurmet Mandal. Ranga Reddy Dist.
2. All concerned .....Defendants

To,
All Concerned

NOTICE

Please take notice that all the General Public is informed that, the above named Plaintiffs have filed the above suit for declaration of plaintiffs as the Legal Heir of deceased Late Smt.Akuthota Chandrakala and the same is posted on 11.12.2023, at about 10:30 AM, on the file of above Hon'ble Court for any objections. As such any person or persons have any objections to declare the plaintiff herein as Legal Heir of Late Smt. Akuthota Chandrakala make it convenient to appear either in person or through an Advocate, before the above Court on above mentioned date and time. Failing which, the matter will be decided as prayed.

SCHEDULE OF PROPERTY
SUIT SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of Plot No.19 & 20, admeasuring 400 sq.yds or 334.44 sq.metres, (each Plot adm 200 sq yds) in Survey No.482, situated at. Anajpur Village and Grampanchyath, (Previously Hayathnagar Revenue Mandal) Abdullapurmet Mandal, Ranga Reddy District, Registration Sub-District, Amberpet, and bounded as follows:-North:- Plot No.18 South :- Plot No.21,East :- 20' feet wide Road,West :- Plot No's.14 & 15,

(BY THE ORDER OF THE HON'BLE COURT)
M/s.L.RAJAVARDHAN REDDY
Advocates
Off: 3-11-467/NR,Shivaganga Colony,L.B.NAGAR
HYDERABAD
Cell: 7396192333

IN THE COURT OF HON'BLE PRL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S No. 685 OF 2023

BETWEEN:-
1. Smt. Desham Sulochana W/o Late D. Ramchandar Goud, aged about 64 years, Occ: House Wife,
2. Smt. Anitha W/o Late D. Narayana Goud, aged about 41 years, Occ: House Wife,
3. Desham Pavan Kumar S/o Late D. Narayana Goud, aged about 22 years, Occ: Student,
4. Desham Pravalika D/o Late D. Narayana Goud, aged about 20 years, Occ: Student,
5. Desham Pranay D/o Late D. Narayana Goud, aged about 18 years, Occ: Student,
All 1-5 are R/o H. No. 2-69/1, Muduchinthalapally (V)(M) Medchal-Malkajgiri District - 500101.
6. Smt. Desham Laxmi @ Abboagouni Laxmi, D/o Late Sri D. Ramchandar Goud, W/o Anjaneyulu Goud,aged about 41 years, Occ: House Wife, R/o H.No. 1-76, Mazeedpur Village, Shameerpet Mandal, Medchal-Malkajgiri District - 500101. --- Plaintiffs
AND
1.The Tahsildar, Muduchintalapally Mandal Medchal-Malkajgiri District --- Defendants

To
All Concerned ----- Respondents

Please take notice that the above suit is filed by the plaintiffs to declare them as legal heirs of LATE DESHAM RAMCHANDER GOUD and the same is posted on **28-12-2023**, if any person/s having any objection / claims kindly appear either in person or through an advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided accordingly.

// By Order of Court//
G. NAVEEN GOUD
MOHD SAMADULLAH
ADVOCATES
#1-7-139, GROUND FLOOR
Opp. Kamala nagar welfare Association, Kamala Nagar, ECIL, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE VII ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No. 501 OF 2019

Between:-
Likky Laxma Reddy ....Plaintiff
AND
S.Pandu & Another ...Defendants

To,
Defendant No: 1.S.Pandu,S/o S.Venkaiah. Aged about 71 years, Occ: Rul Employee, R/o.H. No. 11-8. New Gaddiannaram, Dilsuknagar,Hyderabad 40.

The above-mentioned Plaintiff has'filed the present suit for Declaration of Title & Perpetual Injunction against the Defendants. As per the orders passed by this Hon'ble Court I am issuing this Publication in Newspaper to the Defendant No:1 S.Pandu in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court on **05-12-2023** at **10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s.
P.SRIDHAR
K.LAVANYA
Advocates
11- 13-43, Road No1, Alkapuri Colony, HYDERABAD
Cell:9848944637

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT, L.B.NAGAR
I.A.NO.400 OF 2023
IN
O.S.NO. 853 OF 2022
(Old O.S.No.119 of 2021)

BETWEEN:
BANDAMIDI YADAMMA AND ANOTHER .. PETITIONERS/PLAINTIFFS
A N D
UPPARI NAGAMMA AND OTHERS .. RESPONDENTS/DEFENDANTS

To
R/D-8. BOLLU RAJESWARI, W/o Bollu Murali Mohan, Aged about 49 years, Occ: Housewife, R/o Plot No.70, Whisper Valley, Raidurgh, Hyderabad-500008.

NOTICE

The Petitioners/Plaintiffs had filed the above I.A. under Order 9 Rule 9, R/w 151of CPC seeking to restore the suit to its original place by setting aside the Dismissal Order Dated 28.02.2023 against the Respondent/Defendant Nos.7 to 10 which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 30.11.2023 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Sd/-
P.ACHUTHAM REDDY,
G.RAJENDER REDDY,
ADITYA VARDHAN REDDY
Advocates,
H.No.1-8-732/16, 1st Floor, Bhagyanagar Jr.College Building, Vegetable Market Road, Nallakunta, Hyderabad.
Phone: 9848896888

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE AT: ALAIR
O.S.No. 201 OF 2022

Between:
S.V.V.N. Laxmi ....Plaintiff
AND
Avala Somi Reddy and another ....Defendants

To,
1. Avala Somi Reddy S/o. Damodar Reddy Age:47 yrs Occ:Software Engineer R/o. H.No. 2-1-55/4 Laxma Reddy Colony, Uppal, Medchal-Malkajgiri Dist.

NOTICE

Please take notice that the above-named plaintiff herein have filed above suit for Perpetual Injunction in respect of suit schedule property against the defendants, and the same is posted on 29-11-2023 at about 10:30 AM, on the file of above Hon'ble Court for any objections. As such any person or persons have any objections regarding the above said issue, make it convenient to appear either in person or through an Advocate, before the above Court on above mentioned date and time. Failing which, the matter will be decided as merits.

SCHEDULE OF PROPRETY

The suit schedule property land bearing Sy. No. 284/A1/1 admg. Ac. 0-20 Gts, Sy No. 284/A1/2 admg. Ac. 0-20 Gts, Sy No. 284/A4/1 admg. Ac.0-13 Gts, Sy No. 284/A4/2 admg. Ac. 0-13 1/2 Gts, Sy no. 284/A4/3 admg. Ac. 0-13 1/2 Gts. Total admg. Ac. 2-00 Gts, situated at Dattrapally Village Yadagiri gutta Mandal Yadadri-Bhongir Dist. Are together bounded by:
NORTH : 30' Ft.Wide Road
SOUTH : Government Land
EAST : Land of Totakuri Ailaiah and Appam Shobhan Babu
WEST : Land of Bairagani China pullaiah and Totakuri Mallaiah.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
M.A.RAHEEM
B.A.,LL.M.
Advocate,Bhongir.
Cell:9848061761.

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO.64 OF 2015

Between:
Mallikarjuna & another .....Petitioners/Plaintiffs
AND
G.V.Sheshaiah & others .....Respondets/Defendants

NOTICE

To,
Smt.G. Renuka Devi.Wo.D.Vijay Kanna, Aged about 38 yrs. Occ: Business, R/o.H.No:309/A, HIG Phase-I Madhava Nagar. Ramchandrapuram, Hyderabad Telangana

Sir/Madam
The above named Petitioner/ Plaintiff has filed a suit for Declaration and Partition in which he has filed petition to implead you as proposed defendant the said suit is posted to **04-12-2023** for your appearance either personally or through the counsel at **10-30 A.M.** in the above mentioned court. Hence you are hereby requested attend the above said court on **04-12-2023 at 10-30.A.M.** either personally or through counsel otherwise the mater will be heard in your absence on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)
DINKAR.KULKARNI
ADVOCATE
Off#18-3-77, Bhatji Bapu Bagh, Chatrinaka, Kandikal Gate
Hyderabad-52, Cell:9346329605

BEFORE THE HONORABLE XTH JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
OS NO: 3427 OF 2021

Between
M/s. BANK OF BARODA, Represented by its Chief Manager Goutham Khan S/o Gobardhan Chandra Khan Aged About Years, Age: 39years Branch Address: Bank of Baroda, Punjagutta Branch, 6-3-667/4,Sirimalle Towers, Near Yasoda Hospital, Punjagutta,Hyderabad- 500082 ……..Plaintiff
AND
1. Mr. GALI VINAY NAIDU S/o G.Jagannadham Naidu Aged about yrs, Occ: business, R/o Flat No:502,NMR Diya Residency, Vinayak Nagar, Hafeezpet Hyderabad -500032
2. Mr. K.E.Hari babu S/o Not Known to the plaintiff,aged about: major, Occ: Business, R/o Flat No:502,NMR Diya Residency, Vinayak Nagar, Hafeezpet Hyd …………Defendants

Please take notice that the applicant has filed the above Suit for recovery of money. The above said case is posted to 29-11-2023 at 10.30 A.M. in the above Court. The Defendants may approach this Honorable Court with valid documents either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// BY ORDER OF THE COURT//
MRS GOPAL
Advocate
OFF : H.No.8-3-167/A/29, Vikaspuri colony, near A.G's colony ,Hyderabad-500038
Mobile; 7396970010, 8790145150,
E-mail: satyagopal.1972@gmail.com

IN THE COURT OF HON'BLE 9th JUNIOR CIVIL JUDGE: C.C.C.: AT HYDERABAD.
O.S.NO. 1246 OF 2018

BETWEEN:-
Shyam Lal .....Plaintiff
AND
Ashok Lal and others .....defendants

To,
D.18 Surender Singh, S/o Late Ram Lal Singh, aged Major, Occ: Business
D.19 Sandhya Bai, D/o Late Ram Lal Singh, Aged Major, Occ: housewife
D.20 Sujatha Bai, Late Ram Lal Singh, aged major,Occ: House wife
All are R/o 10-5-2/3/3, Masab Tank, Dhobi Ghat, Hyderabad.

Take notice that the petitioner has filed present suit seeking relief of partition, and you are hereby directed to appear before the Hon'ble Court on **22-11-23, at 10:30 A.M.** either by person or through Pleader. Hence this notice.

By order of Court
Sri Bankat Lal Mandhani
Advocate,
Hyderabad. Ph 9959746331

IN THE COURT OF THE HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE : R.R.DISTRICT AT : L.B.NAGAR
O.S.NO.654 OF 2018

BETWEEN:
Sunkoji Narsimha Chary @ Vadla Narsimha Chary & others ...Petitioners/Plaintiffs
AND
Gundlapally Dhanraj Goud & others ...Respondents/Defendants

To,
5.Gurram Raji Reddy, S/o.Late G.Ram Reddy, Aged about 48 years, Occ: Agriculture, R/o.H.No.1-93, Injapur Village, Abdullapurmet Mandal, R.R.District.
6.Bollu Swamy, S/o.Late Agaiah, Aged about 75 years, Occ: Agriculture, R/o.H.No.2-43, Injapur Village, Abdullapurmet Mandal, R.R.District.
7.Bollu Kishan,S/o.Late B.Narahari Aged about 56 years, Occ: Agriculture, R/o.H.No.2-43, Injapur Village, Abdullapurmet Mandal, R.R.District.

Please take notice that the above suit is filed against defendants No.1 to 9 for perpetual Injunction in respect of land admeasuring Ac.0-17 guntas., in Sy.No.2/A, situated at Injapur Village, Abdullapurmet Mandal, R.R.District., and the above suit is posted to **27-12-2023** for your appearance. Hence you may appear before the said court on **27-12-2023 at 10:30.A.M** by person of through Advocate if any in the said Court at 10:30 A.M. If you fail to attend the above Court on the said date the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
P.SRINATH,
S.Sagar Rao
K.Surendar
ADVOCATES
#103, Sunandha Apartments, Opp. T.V. Tower, Malakpet, Hyderabad-500 036, Ph: 040-29700196
E-mail: psnath5445@gmail.com

IN THE COURT OF THE I SENIOR CIVIL JUDGE,CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S.NO. 457 OF 2023

Between:
B.Vyshnavi ....Plaintiff
And
All Concerned & others ..... Defendants

To,
All Concerned

Please take notice that the above plaintiff filed suit for declaration of legal heir and the said suit stand posted for your appearance on **18-12-2023** before the above court. Please do appear before the said court on the said date at 10.30 a.m. in person or through counsel, failing which the matter will be decided in your absence

//BY ORDER OF THE COURT//
J.RAJESHWAR RAO,
M.ANUSHA
ADVOCATES
H.No. 16-11-1/5/11, Saleemanagar colony, Malakpet, Hyderabad -36
Mobile No. 9848994225
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM VI ADDL METROPOLITAN MAGISTRATE : MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: L.B.NAGAR
O.S.NO.1860 OF 2022

Between:
Panakanti Sejal ......Plaintiff
AND
Kambham Sita Ram Reddy & Others ......Defendants

To,
3.Kambham Sanjeeva Reddy, S/o Late K.Kista Reddy, Aged about 48years, Occ: Business, R/o.H.No 7-117/A, Sai Nagar colony, Ghatkesar Village and Mandal, R.R.District.
11. Smt. Adama Vijaya Laxmi W/o Bhoopal Reddy, Aged about 49 years, Occ: House wife, R/o Ghatkesar Village and Mandal, R.R.district.

Please take notice that the above suit is filed against defendants No.1 to 14 for declaration to declare the reg. sale deeds of the defendants as illegal, sham, null and void documents and not binding on the plaintiff in respect of the Plot Nos. 57 and 58, in Sy.No.181, admeasuring 400 Sq.Yards., or 334.4 Sq.Mtrs., situated at Ghatkesar Village and Gram Panchayat, Ghatkesar Mandal, R.R.District., and the above Suit, it is reported to the Hon'ble court that defendants No.3 (Kambham Sanjeeva Reddy, S/o.Late K. Kista Reddy) and Defendant No.11 (Smt. Adama Vijaya Laxmi W/o.Bhoopal Reddy) has died and the case is posted to **28-11-2023** for your appearance and hearing. Hence you may appear before the said court on **28-11-2023 at 10.30 A.M.** by person or through advocate, otherwise the case against you will be set exparte and the case, will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
P.SRINATH,
S.Sagar Rao
K.Surendar
ADVOCATES
#103, Sunandha Apartments, Opp. T.V. Tower, Malakpet, Hyderabad-500 036, Ph: 040-29700196
E-mail: psnath5445@gmail.com

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

వనస్థలిపురం ఏసీపీపై సీఈఓకు ఫిర్యాదు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కిగౌడ్



నవతెలంగాణ-హాయత్ నగర్/ఎల్ బి నగర్ :
తన ఇంటిపై అర్ధరాత్రి పోలీసుల దాడి పై శనివారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ ను కలిసి ఎల్బి నగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ ఫిర్యాదు చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్బి నగర్ లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి పోలీసులు తొత్తులుగా పని చేస్తున్నారు. కనీసం వారెంట్ లేకుండా అర్ధరాత్రి ఇళ్లు, ఆఫీస్ పై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారు. ఎలక్షన్ కోడ్ ఉన్నప్పుడు ఏ అధికారైనా ఎలక్షన్ కమిషన్ పరిధిలోనే పనిచేయాలన్నారు. పోలీస్‌లు తమ ఇష్టం వచ్చినట్లు ఇండ్ల పై దాడులు చేయకూడదన్నారు. జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. సోదాలు చేసినా వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి, హయత్ నగర్ సీఐ వెంకటేశ్వర్లు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు పనిచేస్తున్నారన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి కి, డీజీపీకి ఫిర్యాదు చేస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని హుస్సేన్ సాగర్‌లో పాతరేయాలని ప్రజలు కోరుకుంటున్నారని మధు యాష్కీ గౌడ్ అన్నారు.

ఎల్‌బి నగర్‌లో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొడుతుందా..?

బీజేపీ, బీఆర్ఎస్ బోణి కొట్టేనా..?



నవతెలంగాణ-హాయత్ నగర్
మలక్‌పేట నియోజకవర్గ పరిధిలో నుండి పునర్విభజనలో భాగంగా 2009లో లాల్ బహదూర్ నగర్ నియోజక వర్గం కొత్తగా ఏర్పాటు చేశారు. 2009లో కాంగ్రెస్ పార్టీ నుండి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, టీడీపీ నుండి ఎస్‌వీ కృష్ణ ప్రసాద్, బీజేపీ నుండి ఆకుల రమేష్ గౌడ్, ప్రజారాజ్యం నుండి సామ రంగారెడ్డి బరిలో నిలబడ్డారు. సుధీర్ రెడ్డి కాంగ్రెస్ నుండి గెలుపొందారు. ఇక 2014లో టీడీపీ నుండి అన్యూహంగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ర్యాగ కృష్ణయ్య, కాంగ్రెస్ నుండి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ నుండి ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్‌లు బరిలో ఉండగా ఎవరు ఊహించని రీతిలో టీడీపీ ఎమ్మెల్యేగా ర్యాగ కృష్ణయ్య గెలుపొందారు. 2018లో కాంగ్రెస్, టీడీపీ అలవెన్స్‌తో సుధీర్‌రెడ్డిని కాంగ్రెస్ నుండి, బీజేపీ నుండి పేరాల శేఖర్ జీని, బీఆర్ఎస్ నుండి ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్‌లు బరిలో ఉండగా టీడీపీ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి సుదీర్ రెడ్డి గెలుపొందారు. ఎవరు ఊహించని విధంగా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం ఎల్‌బినగర్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 5,66,876 లక్షల మంది ఓటర్లు ఉండగా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో టీడీపీ, సీపీఎంలు పోటీగా దూరంగా ఉండటం, బీజేపీ కి జనసేన మద్దతు ఇవ్వడం, సీపీఐ పార్టీ కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడం, బీఆర్ఎస్ ఒంటరిగా బరిలో దిగుతున్నారు. అసెంబ్లీ ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటి వరకు ఖాతా కూడా తెరవని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గెలుస్తాయా, లేక మూడో సారి కూడా కాంగ్రెస్ గెలిచి హ్యాట్రిక్ సాధిస్తుందో వచ్చే 3వరకు ఆగాల్సిందే...

ఎల్‌బి నగర్‌లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు బోణీ కొట్టేనా

2009 లో ఏర్పాటైన లాల్ బహదూర్ నగర్ లో రెండు సార్లు కాంగ్రెస్, ఒకసారి టీడీపీ గెలిచాయి. నాల్గో సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి అధికార పార్టీ బీఆర్ఎస్‌లో చేరిన సిట్టింగ్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్ రెడ్డి బీఆర్ఎస్ నుండి బరిలో ఉండగా, బీజేపీ నుండి సామ రంగారెడ్డి, కాంగ్రెస్ నుండి నిజామాబాద్ ఎంపీగా పనిచేసిన కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ గౌడ్ లు వున్నారు. అందులో అభ్యర్థి ఎవరైనా సరే రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవగా, ఒకసారి టీడీపీ నుండి గెలుపొందారు. ఇక రెండు సార్లు ఓడిన బీఆర్ఎస్ పార్టీ కి కలిసొస్తుందో లేదో.. ఇక 2009 పీఆర్పీ నుండి ఓటమి చవిచూసిన సామ రంగారెడ్డి, 2014లో ఆర్.కృష్ణయ్య కు అధిష్టానం టికెట్ ఇవ్వడంతో మద్దతుగా నిలిచి గెలిపించారు. 2018లో కాంగ్రెస్, టీడీపీ అలవెన్స్ తో సామ రంగారెడ్డి ఇబ్రాహీం పట్నం కు టీడీపీ నుండి బరిలో నిలిచి ఓడిన కూడా ,ఎల్ బి నగర్ లో ఉన్న తన క్యాడర్ అంతా కూడా సుదీర్ రెడ్డి గెలుపుకు పనిచేశారు. ఇప్పుడు(2023)బీజేపీ నుండి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. ఎల్ బి నగర్ లో చాలా తెలివైన ఓటర్లు ఉండగా ఎవరిని గెలిపిస్తారో డిసెంబర్3వరకు ఎదురు చూడాల్సిందే మరి.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న ఆర్టీసీ బస్సు..

చికిత్స పొందుతూ మహిళ దుర్మరణం



నవతెలంగాణ-హాయత్‌నగర్
ఓ ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మహిళ తుదిశ్వాస విడిచిన ఘటన ఎల్ బి నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగోల్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో నివాసం ఉంటున్న హేమలత (48). ఆమె కుమారుడైన వడ్డేపల్లి సాయి కృష్ణతో కలిసి టీఎస్ 07జీజే 1302గల ద్విచక్ర వాహనంపై శనివారం ఎల్‌బినగర్ నుండి మన్సూరబాద్ మీదుగా ఇంటికి వెళ్తూన్న క్రమం లో కామినేని ఎదురుగా ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వద్దకు రాగానే వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఏపీ 21 జెడ్0356గల ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో వాహనం వెనుక కూర్చున్న హేమలత పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమి త్తం ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించ గా చికిత్స పొందుతు దుర్మరణం చెందగా ఫీర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీఎస్పీతోనే బహుజనుల రాజ్యాధికారం

- ధన బలం జన బలం మధ్య ఎన్నికల పోరాటం..
- బీఎస్పీ పార్టీ అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-బడంగ్ పేట్
రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తే నే బహుజనులు రాజ్యాధికారం వస్తుందని, ఈ ఎన్నికలు ధన బలం జన బలం మధ్య పోరాటం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్. ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న క్రీడా మైదానంలో ఎన్నికల ప్రచార సమావేశమునకు మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ గుడ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డా.అర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. బీఎస్పీ పార్టీ అభ్యర్థి కొత్త మనో హర్ రెడ్డికి మద్దతుగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తేనే బహుజనులకు రాజ్యాధికారం వస్తుందని, రాను న్న అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికేతరులను తరిమి కొట్టి స్థానికులకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వ భూములను పేద ప్రజలకు పంపిణీ కోసం బీఎస్పీ పార్టీ పని చేస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కొత్త మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి దయానంద్, మహిళా కన్వీనర్ అనితారెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-సంతోష్ నగర్
ఈ నెల 30న జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో చంపాపేట డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎల్బీనగర్ పార్టీ ఇంచార్జి శ్రీ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొని బైరామల్ గూడ ఓల్డ్ విలేజ్, సాయి నగర్ , ప్రగతి నగర్ , సీతారాం నగర్, ఎస్ వి కాలనీ, లక్ష్మీ గణేష్ నగర్, దుర్గా నగర్ , మాధవ నగర్ , డిఫెన్స్ కాలనిలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి సుదీరన్న ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో చంపాపేట డివి జన్ పార్టీ అధ్యక్షులు ముడుపు రాజి రెడ్డి, ఎల్బీనగర్ పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్, వింజమూరి రాఘవాచారి , సుంకోజు కృష్ణమా చారి, బొక్క సదానంద్ రెడ్డి , మేక సురేందర్ రెడ్డి , బొంబాయి యాదయ్య,సాయి , నవీన్, చేగొని మల్లేష్ గౌడ్, చీర తిరుమలేష్, వెంకటేష్, మెట్టు వెంకట రెడ్డి , సామ సురేందర్ రెడ్డి , పన్నా ముదిరాజ్ , ఖాదర్, కొండా యాదగిరి రోజా రెడ్డి , వసంత , శ్రీనివాస్ కురుమ, శివ గౌడ్, చందు యాదవ్ , జగదీశ్ గౌడ్, శ్రీకాంత్, గోగిరెడ్డి అంజి రెడ్డి , గోగు శేఖర్ రెడ్డి , వసంత, ప్రతాప్, గుమ్మడవెల్లి సాయి కిరణ్ , నిషికాంత్ రెడ్డ, శ్రీకాంత్ , దేవేందర్ , శ్రీధర్ రెడ్డి శివ , సంతు జీవన్ , దీపక్ , సంరెడ్డి సురేందర్ రెడ్డి, వసంత, నాగమణి , యాదిరెడ్డి , వీణ , అంబికా, షన్ను , కవిత తదితరులున్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారంలో దూసుకుపోతున్న జిట్టా రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం
ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, శాసన సభ్యుడు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గెలుపు కోసం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎల్బీ నగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డి.సుదీర్ రెడ్డికి మద్దతుగా డివిజన్ పలు కాలనీ లో జిట్టా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్జల మధుసూదన్ రెడ్డి , కుంట్లూర్ వెంకటేష్ గౌడ్‌తో కలిసి నాయకులు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. శక్తి నగర్ , రేడియో కాలనీ ,ఆర్‌టీసీ కాలనీ లలో అజయ్ యాదవ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు . శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల ను గూర్చి, ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను గూర్చి తెలియ జేస్తూ ప్రచారం చేసారు. కారు గుర్తుకు ఓటు వేసి మరొక్కసారి ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రంగా నర్సింహా గుప్తా ఇంటి ఇంటికి ప్రచారం..



నవతెలంగాణ-ఎల్‌బి నగర్/ చైతన్యపురి
చైతన్యపురి డివిజన్‌లోని భవానినగర్ కాలనీలో ఎల్ బినగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి మద్దతుగా చైతన్యపూరి డివిజన్ కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా ఇంటి ఇంటి కి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం అభి వృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రుద్రారపు శంకర్, వినోద్ యాదవ్, గంప భాగ్యశ్రీ , భార్గవ్, దివేశ్, సుమీత్ మొదలగు వారు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి

- కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్ఆర్



నవతెలంగాణ-మీర్ పేట్
హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెనగారి లక్ష్మారెడ్డి(కెఎల్ఆర్) ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లెలుగుడాలోని పలు కాలనీల్లో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డితో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నాడని ఈ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంద న్నారు. రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కి ఓటు వేసి సోనియాగాంధీకి గిఫ్ట్ గా ఇద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

నేటితరం విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాల జీవన విధానంపై అవగాహన



నవతెలంగాణ-హస్తినాపురం

గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన విధానం, వారి నేపథ్యం నేటి తరానికి అర్ధమయ్యేలా చెప్పడం కోసం అక్షర ఇంటర్నేషనల్ స్కూల్, ఎల్‌బి నగర్ బ్రాంచ్ అక్షర గ్రామోత్సవ్ పేరుతో ఒక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల వేషధారణలో అలరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కులవృత్తులు, వారి రోజువారీ కార్యక్రమాలను తలపించేలా విద్యార్థులు చేసిన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ రమణి మాట్లాడుతూ నేటితరం విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన విధానం, వారి నేపథ్యం మీద అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నదన్నారు. అంతర్జాతీయ పద్ధతిలో భోధన చేస్తూనే నేటి గ్రామీణ చరిత్రను, ప్రజల ఇతి వృత్తాన్ని పాఠశాల విద్యార్థులకు బోధిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ జగన్ మోహన రావు అరిశనపల్లి, ప్రిన్సిపాల్ రమణి, వైస్ ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కుక్కలకు విషమిచ్చి చంపారు

- ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్ధారణ
- సెప్టెంబర్ 7న పిగ్లీపూర్ ఘటన
- గ్రామ పంచాయతీ ట్రాక్టర్ కుక్కల దేహాల తరలింపు, పలు అనుమానాలకు తావు..
- నాడు కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్లిన బ్లూ క్రాస్ సభ్యులు





నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పిగ్లిపూర్ గ్రామంలో గత సెప్టెంబర్ 7న జరిగిన 40 కుక్కల మృతికి కారణం ఏమిటనేది ఇప్పటికీ మిస్టరీగా మిగిలింది. మృతి చెందిన కుక్కలను గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో తరలించడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్‌లో ఎందుకు తరలించారనేది ప్రశ్నగా మిగిలింది. అసలు 40 కుక్కలు మృతికి కారణం ఏమిటనేది ఇప్పటీకీ స్పష్టత లేదు. నాడు జరిగిన ఈ ఘటనకు బ్లూ క్రాస్ సభ్యులు స్పందించి రంగారెడ్డి కలెక్టర్, వెటర్నరీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్థానిక వెటర్నరీ డాక్టర్ నరసింహరావు కుక్కల మృతదేహాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. తదనంతరం అక్టోబర్ 9న ఇచ్చిన ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా కుక్కలకు విషమిచ్చి చంపారని నిర్ధారణ అయినట్లు వెటర్నరీ అధికారులు చెప్పుకొస్తున్నారు. కుక్కలకు విషం ఇచ్చి చంపింది ఎవ్వరనేది ఇప్పటికీ తెలియరాలేదు. వాటిని గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్‌లో తరలించడంతో ఈ విషయం సర్పంచ్‌కు గాని, పంచాయతీ కార్యదర్శికి తెలియకుండా జరిగిందా, తెలిసే జరిగిందా అనేది స్పష్టత బహిర్గతం కావాల్సి ఉంది. పోలీసుల కేసు నమోదు చేసుకుని రెండు నెలలు దాటినా కుక్కల మృతికి కారణమైన బాధ్యులను గుర్తించలేదనేది ఆరోపణలు.. కుక్కల మృతి కారమైన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొంతమంది గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

విషం ఇచ్చినట్లు నిర్ధారణ : వెటర్నరీ డాక్టర్ నర్సింహ రావు

గత సెప్టెంబర్ పిగ్లీపూర్ గ్రామంలో అనుమానంగా 40 కుక్కలు ఒకేసారి మృతి చెందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 5 కుక్కల శరీర భాగాలను ఫోరెన్సిక్ ల్యాబ్ పంపడం జరిగింది. ఫోరెన్సిక్ ల్యాబ్ పరీక్షల ఆధారంగా విషం ఇచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. నివేదిక ఆధారంగా పోలీసులు బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు.

కేసు దర్యాప్తు చేస్తున్నాం : సీఐ మన్మోహన్

పిగ్లీపూర్ లో కుక్కల మృతికి సంబంధించి కేసు నమోదు చేయడమైనది. అందుకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నాం. కుక్కల మృతికి కారణమైన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

అధికారంలోకి రాగానే ఇంటి పన్నులు తగ్గిస్తాం



- బీజేపీ అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ-మీర్‌పేట్

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే ఇంటి పన్నులు తగ్గిస్తామని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ అన్నారు. శనివారం మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పలు కాలనీల్లో కమలం గుర్తుకు ఓటువేయాలని మీర్ పేట్ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పొట్టకొట్టిన మంత్రి సబితమ్మకు ఈ ఎన్నికల్లో ఓటమి తిప్పలు తప్పవన్నారు. నియోజకవర్గంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్స్, పింఛన్లు ఇవ్వటం లేదని మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గట్టుపల్లి, అకాన్ పల్లి గ్రామస్థులు ఘెరావ్ చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇంటి పన్నులు, నల్లా బిల్లుల భారం ప్రజలపై మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి రాగానే సగం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వానికి, మంత్రి



సబితమ్మకు డబుల్ బెడ్ రూమ్స్‌ను స్థానికులకు, పేదలకు ఇవ్వాలని బీజేపీ ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ ఎస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కీసర గోవర్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, మధు, శ్రవణ్, ప్రజాప్రతినిధులు, బీజేపీ, బీజేవైఎం, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి బీజేపీతో సాధ్యం



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ గ్రామంలో బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ను గెలిపించాలని కోరుతూ శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో 17వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల ప్రజలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అంతేకాకుండా నియంత పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కుటుంబ పాలనపోయి ప్రజా సంక్షేమ ప్రభుత్వం రావాలంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అందెల శ్రీరాములు యాదవ్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు 17వ డివిజన్ భుత్ కమిటీ అధ్యక్షులు మునుగాల ప్రభాకర్ రెడ్డి,నాయకులు సుధాకర్, రామిడి శేఖర్ రెడ్డి,రవికుమార్, లక్ష్మణ్, నరేష్, వికాస్, అర్జున్ గౌడ్, కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పరిపాలనలో విఫలమయ్యారు

- హుజురాబాద్ శాసనసభ్యులు, ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

నవతెలంగాణ-వనస్థలిపురం

సీఎం కేసీఆర్ పాలనలో విఫలమయ్యారని, మహిళల మానానికి రక్షణ కరువైందని హుజురాబాద్ శాసనసభ్యుడు, ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఏరియా హాస్పిటల్ చౌరస్తా వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బీయన్‌రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్‌లో స్థానిక బీయన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిలు ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ కార్యక్రమానికి హుజురాబాద్ శాసనసభ్యులు ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ పాలన అస్తవ్యస్తంగా తయారయిందన్నారు. సాహెబ్ నగర్ అడ్డా బీజేపీ గడ్డ, ఈ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడం వేయడం ఖాయమని, 20 సంవత్సరాల నుంచి నిరంతరం సేవ చేస్తున్న రంగన్నను ఈ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి సామ రంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటల రాజేందర్ బీజేపీలో వందమంది, సాహెబ్ నగర్ ఏర్పాటుచేసిన సమావేశంలో సుమారు 400 మంది సాహెబ్ గ్రామ వాసులు గంగం ప్రేమ్ నాథ్ సహచరులు, మేడాల సందీప్ గౌడ్ వారి సహచరులు, విజయ్ వారి సహచరులను బీజేపీ పార్టీలోకి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవ కిషోర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి, బొమ్మ రఘురాం నేత, శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రావు, శరత్ కుమార్, సంతోష్ రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, పవన్ రెడ్డి, మహిళా నాయకురాలు ఆదిలక్ష్మి, సంతోషి, సౌ మ్య, వనజ, జ్యోతి, నాయకులు జైపాల్ రెడ్డి, రవిశంకర్, శ్రీధర్ రావు ,చందు, శివశంకర్ గౌడ్, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, రమేష్, నారాయణ, ప్రశాంత్ రెడ్డి, సురేష్ కుమార్, భరత్, ప్రేమ్, భాను, దుర్గాప్రసాద్, శివకుమార్, వికాస్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారంకు రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం



నవతెలంగాణ-చైతన్యపురి

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. రామకృష్ణపురం డివిజన్‌లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ శాసనసభ అభ్యర్థి కిచ్చేన్న గారి లక్ష్మా రెడ్డికి మద్దతుగా వాసవి కాలనీ ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఎట్టి పరిస్థితిలోనూ ఇచ్చిన హామీలను నెరవేర్చితీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, పగడాల శ్రీశైలం, కల్యాణ్ యాదవ్, శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,మణికంఠ, శ్రవణ్ , శ్రీధర్, కృష్ణ, ఇస్మాయిల్, ఇమ్రాన్,రాజు నాయక్, ప్రేమ్ నాయక్, భాస్కర్ నాయక్ ఇస్మాయిల్, సలీం, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

హామీలు నెరవేర్చా.. అభివృద్ధిని చూసి ఓటు వేయండి



▸ బీఆర్ఎస్ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్‌బి నగర్ :

ఎల్‌బినగర్‌లో అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఎల్.బి.నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శనివారం కొత్తపేట డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్ కాలనీ, చుట్టుపక్కల బస్తీల్లో స్థానిక నాయకులచే కలిసి ఇంటిఇంటికి పాదయాత్ర చేస్తూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ తన ప్రచారాన్ని కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా బస్తీవాసులు సుధీర్ రెడ్డి కి అడుగడుగునా మంగళహారతులు, డప్పులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మరోసారి నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, విశ్వేశ్వర రావు, మహిళా అధ్యక్షురాలు శ్వేత రెడ్డి, మహేష్ రెడ్డి, విజయ గౌడ్, ఉదయ్ గౌడ్, ఇటికల యాదగిరి, జోగు నగేష్, దీప్‌లాల్, మల్లెపాక యాదగిరి, బాలాజీ, యాసిన్,బట్టు అంజయ్య, గాలయ్య, రామకృష్ణ, సాయిలు, రాజేష్, నాగరాజు, డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు, వివిధ విభాగాల కమిటీ సభ్యులు, పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్



గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి నియోజకవర్గంలో అద్భుతంగా అభివృద్ధి చేశాని జరిగిన ప్రగతిని చూసి మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దేవీరెడ్డి సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ ప్రజలను కోరారు. శనివారం నాగోలు డివిజన్‌లో ఇందిర ప్రస్తా కాలనీలో మాతృ భూమి ఉత్సవ కమిటీ సిటిజన్ ఫోరం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంపులుగా వచ్చే ఇతర పార్టీల మాయమాటలు నమ్మకుండా ప్రజాసేవలో పాలుపంచుకునే వారికే ఓటు వేసి ఆ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. కాలనీవాసులు మాట్లాడుతూ పూర్తి మద్దతు మీకే అని ప్రకటిస్తూ వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, బీఆర్ఎస్ నాయకులు గోల్కొండ మైసయ్య ,సంతోష్ కాలనీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ శ్రీ కన్వెన్షన్‌లో వైదేహినగర్ నార్త్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, వైదేహినగర్ కాలనీవాసులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం, విజయపురి కాలనీ సంక్షేమ సంఘం భవనంలో విజయపురి ఫేస్ 2 కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం, చైతన్యనగర్ కాలనీలో రోడ్డు షో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్‌బి నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాల్లో నేను చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మళ్ళీ నన్ను గెలుపిస్తాయ న్నారు. కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివి జన్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, అనిల్ చౌదరి, సామ బుచ్చిరెడ్డి, సుమన్ గౌడ్, పొగుల రాంబాబు, జగన్ మోహన్, రాఘవేంద్రరావు, అరుణ్ నాయకులు, పలుకాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి



▸ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

కాలనీల సమగ్రాభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1,2,3,4,18,19,20, 21,41 డివిజన్‌లకు సంబంధించిన పలు కాలనీల అసోసియేషన్ అధ్యక్షుడు వంటేరు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతంతో సంబంధం లేని, తెలియని వ్యక్తులు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కనిపించని వాళ్ళు నేడు ఎన్నికలు రాగానే డబ్బు సంచులతో వస్తున్నారని పనిచేసే వాళ్ళను గుర్తించాలని, అభివృద్ధికి పట్టం కట్టలన్నారు. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేసినట్లు మరొక్కసారి గెలిపిస్తే మరింత అభివృద్ధికి బాటలు వేస్తూ కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని కారు గుర్తుకు ఓటు వేసి అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చింది అంటే అది కేసీఆర్, కేటీఆర్ వల్లే సాధ్యమైందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు వివిధ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో విశ్వనగరంగా హైదరాబాద్

నవతెలంగాణ - చైతన్యపురి

సీఎం కేసీఆర్ నాయకత్వంలో విశ్వ నగరంగా రూపొందిన హైదరాబాదులో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్ నగర్ డివిజన్ సౌత్ డాక్టర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో యువ నాయకులు కార్తీక్ రెడ్డి తో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. శాంతిభద్రతలతో పాటు అన్ని రంగాల్లో నివాస యోగ్యం అయిన హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మార్చటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషి అమోఘమన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

ఇది జనానికి - ధనానికి మధ్య పోరు



ఏ గట్టునుంటారో ప్రజలు తేల్చుకోవాలి

▸ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్‌లో కుట్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వివిధ కాలనీల సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ఎమ్మెల్యే విచ్చలవిడిగా ధనాన్ని ఖర్చుపెట్టి గెలుద్దామనే ప్రయత్నంలో ఉన్నాడని, ప్రజలకు మౌలిక వసతుల కల్పన చేయకుండా కేవలం ఫ్లై ఓవర్లను చూపించి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు సుధీర్ రెడ్డి వ్యక్తిత్వం ఎలాంటిదో తెలుసు. దొంగే దొంగ దొంగ అన్నట్టుగా ఆయన వ్యవహారం ఉందన్నారు. నాపైన, నా మద్దతు దారుల పైన అక్రమ దాడులు చేస్తూ, ప్రచారాన్ని అడ్డుకోవడమే కాకుండా, అనుమతి ఉన్నప్పటికీ ప్రచార రథాలను గల్లీలో తిరగకుండా పోలీసు, ఎన్నికల యంత్రాంగాన్ని వినియోగించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు నావైపు ఉన్నారని, ఇది నాకు సుధీర్ రెడ్డికి మధ్య పోటీ కాదు.. జనానికి ధనానికి మధ్య పోటీ అన్నారు. రామ్ రెడ్డి నగర్, క్రిస్టియన్ కాలనీ, నాగార్జున కాలనీ, హస్తినాపురం ఈస్ట్ ఫేజ్ 1 2 3, అభ్యుదయ నగర్ కాలనీ, జనప్రియ హోమ్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సభ్యులను ఆయన కలిశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జెక్కిడి ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, ధనరాజ్ గౌడ్ , ప్రకాష్ శ్రీను లడ్డు కవిత, భాను, రత్నకుమారి, మల్లేష్ గౌడ్, సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ 75 పైగా స్థానాల్లో గెలుస్తుంది : కర్ణాటక మంత్రి మధు బంగారప్ప



నవతెలంగాణ-ఎల్ బి నగర్ :

కొత్తపేట డివిజన్ ఆర్టీసీ కాలనీలో లింగాల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక మంత్రివర్యులు మధు బంగారప్ప హాజరయ్యారు. బంగారప్ప మాట్లాడుతూ కర్ణాటకలో మేము ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసాం. అక్కడ మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం ఇస్తున్నాం. ఓటమి భయంతో బీఆర్ఎస్ పార్టీ పనిగట్టుకుని మాపై దుష్ప్రచారం చేస్తుందన్నారు. ఇక్కడ సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కూడా వందరోజుల్లో అమలు చేస్తామన్నారు. మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ అగ్రవర్ణాల పేదల, హరిజన, గిరిజన, బహుజన, మైనారిటీ వర్గాల గొంతుకగా అసెంబ్లీలో గళం విప్పే అవకాశం ఇవ్వమని ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలను కోరుకుంటున్నానన్నారు. ఇప్పటిదాకా ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన మాటలు ఏంటి? నియోజకవర్గానికి ఏం ఒరగబెట్టాడని విమర్శించారు. పైన పటారంలోన లొటారంలాగా ఫ్లైఓవర్లు చూపిస్తూ ఇదే అభివృద్ధి అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసీసీ, ఓబీసీ సెల్ నాయకులు కత్తి వెంకటస్వామి, ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, ఆర్టీసీ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పార్టీలు మారిన వారికీ ఓట్లు వేయరు



▸ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి

నవతెలంగాణ-ఎల్‌బి నగర్

తమను గెలిపించిన ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బీజేపీ కార్పొరేటర్లు ప్రయత్నిస్తుంటే, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాత్రం అడ్డుపడుతు న్నాడని ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన మన్సూరాబాద్ డివిజన్‌లోని లెక్చరర్స్ కాలనీ, వినాయక నగర్ కాలనీ, బొమ్మలగుడి, ఎల్లారెడ్డి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, టి నగర్ కాలనీ, కేవీయన్ రెడ్డి నగర్ కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, పవన గిరి కాలనీలలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డితో కలసి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా తీర్పుతో ఎన్నికైన బీజేపీ కార్పొరేటర్ల కు అభివృద్ధిలో అడుగడుగునా ఎందు కు అడ్డుతగులుతున్నాడని ప్రశ్నిం చారు. ప్రజాప్రతినిధులు ఏ పార్టీ వారైనా ప్రజా సంక్షేమం కోసం పని చేయాల్సిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లుగా ప్రజల తిరస్కారానికి గురైన వారిని వెంట వేసుకుని తిరు గుతూ అరాచకాలకు ఆజ్యం పోస్తున్నా డన్నారన్నారు. గెలిచిన తర్వాత తన స్వార్థం కోసం ప్రజాతీర్పును అప హాస్యం చేస్తూ అధికార పార్టీకి అమ్ము డు పోయిన సుధీర్‌రెడ్డి, ప్రజాతీర్పుకు కట్టుబడి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాడుతున్న బీజేపీ కార్పొరేట ర్లకు అభివృద్ధిలో సహకారం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో బీజేపీ కార్పొరేటర్లకు సముచిత స్థానం ఇవ్వ కుండా అవమానపరుస్తున్నాడన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో నియో జక వర్గంలోని 11కు 11 స్థానాల్లో బీజేపీ విజయం సాధించిన ప్పటీ నుంచి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. నియోజకవర్గంలో బీజేపీ బలపడుతోందని భావించి తన కుటిల వ్యూహాలను అమలు చేస్తున్నా డని ధ్వజమెత్తారు.

సుధీర్‌రెడ్డి కుటిల ఎత్తులు చిత్తవుతాయి : కొప్పుల నర్సింహ్మారెడ్డి

ప్రజలు తనను విశ్వసించడం లేదనే విషయం అర్థమైన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గెలుపు కోసం నక్క జిత్తులు పన్నుతున్నాడని మన్సూరాబాద్ కార్పొ రేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి అన్నారు. కానీ, సుధీర్‌రెడ్డి కుటిల ఎత్తులను ఎల్‌బీనగర్ ప్రజలు చిత్తు చేస్తార న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, డివిజన్ బీజేపీ అధ్యక్షులు నాం పల్లి రామేశ్వర్, కొండల్ రెడ్డి, కోట య్యా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి..

నవతెలంగాణ-హాయత్ నగర్

ప్రజల కష్టసుఖాలకు, సిద్ధాంతా లకు అనుగుణంగా ఉండే బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి మూడో సారి ఎన్నికల బరిలో దిగుతు న్నారని ఎల్‌బినగర్ ఓటర్లు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎల్‌బినగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ గోవా పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర అధ్యక్షులు సదానంద్ షెట్ తనవాడే, ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాదయాత్రగా లెక్చరర్స్ కాలనీ రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర ప్రారంభించి అక్కడ నుంచి మన్సూరబాద్‌లో వివిధ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆయా స్థానిక కాలనీ వాసులు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్,నక్క వెంకటేష్ గౌడ్, వివిధ మోర్చాల డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

ఛత్ ఘాట్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో రింగ్ బస్తీ, మగ్దుమ్ నగర్, సీసాల బస్తీ, ప్రాంతాలలో ఉన్న చత్ ఘాట్‌లను శనివారం స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం పురస్కరించుకుని 19,20 వ తేదీ(ఆది, సోమవారాలు)లో జరుగు యూపీ, బీహార్ రాష్ట్రాలకు చెందిన మహిళలు, పురుషులు ఛట్ మాతపూజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని వారికి ఘాట్ల వద్ద ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు కల్పించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా బస్తీల వాసులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి నివాసంలో సమావేశమైన మురళీధర్ రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

2023 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా, జాతీయ నాయకులు మధ్యప్రదేశ్ ప్రభారి మురళీధర్ రావు, శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసానికి, అల్పాహార విందుకు హాజరయ్యారు. అనంతరం కార్యకర్తలు అందరితో ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతు.. ఈ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి, ఉమ్మడి అభ్యర్థి ప్రేమ్ కుమార్‌ని గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం జాతీయ నాయకుడు మురళీధర్ రావు మాట్లాడుతూ.. జాతీయ నాయకత్వం ఇచ్చినటువంటి ఆదేశం మేరకు అందరం సమిష్టిగా పనిచేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కేంద్రంలో బలపర్చాలని తెలిపారు. కూకట్‌పల్లిలో బీజేపీ, జనసేన పార్టీ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ రెడ్డిని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, జిల్లా నాయకులు శంకర్ రెడ్డి, డకయ్య, శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలు కేసీఆర్‌తోనే సాధ్యం



● **కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ గెలుపుకోసం డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి బాలానగర్ పరిధి కోమటి బస్తీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. కాంగ్రెస్ 55ఏండ్ల కాలంలో చేయని అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 9ఏండ్లల్లోనే సాధ్యమైందని తెలిపారు. కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, బస్తీ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కండువా కప్పుకున్న సీనియర్ నేత శిరీష



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్, ఆల్విన్ కాలనీ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా విభాగం సీనియర్ నేత, అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు, సత్తూరు శిరీష కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, అవని స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

జీడిమెట్ల విలేజ్‌లో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం



● **బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్, జీడిమెట్లలో బీజేపీ ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ హాజరై ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సమావేశానికి జీడిమెట్లలోని పలు బస్తీల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై, బీజేపీకి మద్దతుగా నిలిచారు. ఈ నెల 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే మళ్లీ మళ్లీ ఇస్తూ ప్రజలను మోసం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలకు అసలు గ్యారంటీ లేదని అన్నారు. ఎన్నికలయ్యాక బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉండరని అన్నారు. బీజేపీకి ఓటేసి బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బలరాం, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : సుభాష్ నగర్ 130 డివిజన్, సూరారం బస్ స్టాప్ వద్ద బీజేపీ ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ హాజరై ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సమావేశానికి సూరారం కాలనీ సాయిబాబా నగర్ తదితర బస్తీల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై, బిజెపికి మద్దతుగా నిలిచారు. బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. అబద్ధపు హామీలు, మాయమాటలతో 9 ఏండ్లు కుత్బుల్లాపూర్ ప్రజలను ఈ బీఆర్ఎస్ అభ్యర్థి మోసం చేసింది. ఈ నెల 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్: సుభాష్ నగర్ డివిజన్, పాండు బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు భూసిరెడ్డి వాణి, ఏపూరి వినోద సుమారు 300 మందితో కలిసి కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి ఆయన బీజేపీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో నిర్మల, సరితా, కౌసల్య, సంధ్య, శివ, దేవేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, మారుఫ్, ఉస్మాన్, యశ్వంత్ రెడ్డి, సాయి, దాదాపు 300 మంది కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట: జరగబోయే ఎన్నికల్లో తనను కుత్బుల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గం ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి శ్రీశైలం గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం గాజులరామారం డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి నగర్, ద్వారకా నగర్, చెన్నకేశవరెడ్డి నగర్, యండమూరి లేఅవుట్, శ్రీరామ్ నగర్, జాస్మిన్ లేఅవుట్, ప్రాంతాలలో ఆయా కాలనీల మాజీ అధ్యక్షులు జానకిరామ్, వై.ఎఫ్.సి.ఏ జంట నగరాల అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్‌తో పాటు పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, కాలనీ వాసులతో ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారిని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ, జనసేన నాయకులతోపాటు ఆయా ప్రాంతవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : హారిక

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లిలో జగదీశ్వర్ గౌడ్ తిరుగులేదు అంటూ జగదీశ్వర్ గౌడ్ కుమార్తె తన తండ్రికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో దూసుకుపోతున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్, అందరివాడుగా పేరుపొందిన మా నాన్న కు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరుతున్న జగదీశ్వర్ గౌడ్ కూతురు హారిక, నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లో ప్రతి ఇంటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి జగదీశ్వర్ గౌడ్‌ని గెలిపించాలని వేడుకున్న ఆయన కుమార్తె హారిక మాట్లాడుతూ... భారతదేశం కోసం ప్రాణాలర్పించిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజులలో 6 సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా అమలు చేస్తామన్నారు. జగదీశ్వర్ గౌడ్ అని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని హారిక కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

ముచ్చటగా మూడవ సారి భారీ మెజారిటీతో గెలిపించాలి



- డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును ముచ్చటగా మూడవ సారి భారీ మెజారిటీతో గెలిపించాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకట సాయి గ్రీన్ సిటీలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు కి మద్దతుగా కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ గడపగడపకు తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిటీలో నివసిస్తున్న ప్రజలందరికీ రాకపోకలు చాలా సులభంగా మారాయన్నారు. ప్రతి ఒక్కరు గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

గాంధీని భారీ మెజార్టీతో గేలిపించుకుందాం..



- కార్పొరేటర్..మాధవరం రోజాదేవి రంగారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధి ఈనాడు కాలనీ, విజయనగర్ కాలనీలో ప్రచారంలో భాగంగా, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీ గెలుపుకై ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రం అందజేశారు. కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాంధీని గెలిపించాలన్నారు. కాలనీ వాసులను కోరిన డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేండ్ల కాలంలో గాంధీ సహకారంతో, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాంధీని గెలిపించుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడదామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ రావు కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర రావు, భుజంగరావు, అశోక్ రెడ్డి, విట్టల్, బసవయ్య మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావును అఖండ మెజారిటీతో గెలిపించాలి



- కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావును అఖండ మెజారిటీతో గెలిపించాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని డివిజన్లో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ పదేళ్ళ కాలంలో వేల కోట్ల రూపాయాలతో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. పలు సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నా సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ శ్యామ్ లాల్ బిల్డింగ్ లో వేంచేసి ఉన్న శ్రీ సిద్ధి వినాయక(గణేష్ టెంపుల్) దేవాలయాన్ని బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలనీలలో ఇంటింటికి తిరిగి పాదయాత్ర చేపట్టారు.

నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ



కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన బ్రాహ్మణల ఆత్మీయ సమ్మేళనంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తమ పూర్తి మద్దతు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకే నని ఏకగ్రీవ తీర్మానం చేశారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అమోర్ ఆస్పత్రిలో వైద్యులకు వర్క్‌షాప్

- వైద్యశాస్త్రంలో అత్యాధునిక పద్ధతులపై 100 మంది దక్షిణాది రాష్ట్రాల వైద్యులకు శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అమోర్ ఆస్పత్రిలో దక్షిణాది రాష్ట్రాల వైద్యుల కోసం ఒక్క రోజు రీససిటేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ సహకారంతో ఈ నిర్వహించిన కార్యక్రమంలో దక్షిణాది రాష్ట్రాలన్నింటి నుంచి 100 మందికి పైగా క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు పాల్గొన్నారు. నగరంలోని ఈఎస్ఐ ఆస్పత్రి ఎనస్థీషియాలజీ, క్రిటికల్ కేర్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.గోపీనాథ్ ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఇందులో ప్రధానంగా తీవ్రమైన ప్రమాదాలకు గురై వచ్చినప్పుడు, తీవ్ర అనారోగ్యంతో రోగులు వచ్చినప్పుడు వారికి ఉన్న సమస్యలను సూక్ష్మస్థాయిలో గుర్తించడం, అందుకు తగినట్టుగా సరైన చికిత్స అందించడంపై ప్రధానంగా దృష్టి సారించారు. మొత్తం పది లెక్చర్ సెషన్లు, ఆరు ట్రైనింగ్ సెషన్లతో కలిపి ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ వర్క్‌షాప్‌లో ఫ్యాకల్టీగా వ్యవహరించిన అమోర్ ఆస్పత్రి సీఎండీ, ప్రముఖ ఆర్థో-ఆంకాలజీ నిపుణుడు డాక్టర్ కిశోర్ బి.రెడ్డి మాట్లాడుతూ "ఎవరైనా ప్రమాదాల్లో గాయపడినప్పుడు సాధారణంగా మనం ఎముకలకు ఏమైందనే చూస్తుంటాం. కానీ, వాటి చుట్టుపక్కల ఉండే రక్తనాళాలు, కండరాలు కూడా చాలా ముఖ్యం. వాటిని సరిగా పట్టించుకోకపోతే.. ఎముక అతుక్కోడానికి మనం సర్జరీ చేసినా, కట్లు కట్టినా ఆ తర్వాత కూడా రోగి సరిగా నడవలేకపోవడం లేదా చేతులు పని చేయకపోవడం లాంటి సమస్యలుంటాయి. అందువల్ల తీవ్రస్థాయి ప్రమాదాల్లో కండరాలు, రక్తనాళాల పరిస్థితిని కూడా చాలా నిశితంగా పరిశీలించాలి" అని వివరించారు. ఈ సందర్భంగా ఆయన తాను నయం చేసిన కొన్ని ఈ తరహా కేసులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రదర్శించి వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరించిన అమోర్ ఆస్పత్రి క్రిటికల్ కేర్ విభాగాధిపతి డాక్టర్ జక్కినబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ " ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులకు 25 మంది ఫ్యాకల్టీ నిపుణులు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఇది ప్రధానంగా హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్. ఇందులో వారికి అల్ట్రాసౌండ్, ఎకో లాంటి పరీక్షలతో ఎలాంటి విషయాలు తెలుసుకోవచ్చన్న దాని దగ్గర నుంచి అన్ని అవయవాలకు.. అంటే కాలేయం, మూత్రపిండాలు, గుండె, పేగులు.. ఇలా అన్నింటికీ మరింత మెరుగ్గా రీససిటేషన్ చేయడం ఎలాగన్న విషయాలను వివరించాం. దీనివల్ల రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుతాయి" అని చెప్పారు.

క్రీక్ ప్లానెట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- ఆలోచన రేకెత్తించేలా సాగిన విద్యార్థుల నత్య ప్రదర్శనలు
- "కాస్మిక్ లాంబిగస్" నేపథ్యం ఆధారంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫ్యూచరిస్టిక్ విద్యాసంస్థల అనుబంధ శాఖ బాచుపల్లిలోని ది క్రీక్ ప్లానెట్ స్కూల్ వీనస్ క్యాంపస్‌లో సంగం -2023 పేరుతో వార్షిక వేడుకలు శనివారం ఘనంగా ముగిసాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత నాయుడు సయనా, గౌరవ అతిథి మానసిక శాస్త్ర నిపుణుడైన సుధీర్ సంద్ర తో కలిసి దీప ప్రజ్వలన చేసి విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు. "కాస్మిక్ లాంబిగస్" అనే నేపథ్యం ఆధారంగా తీసుకుని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వేగంగా విస్తరిస్తున్న టెక్నాలజీ మానవాళికి ఎలా ఉపయోగమో తెలియజేసే డైనమిక్ ఎవెన్యూ, మానవులు రోబోలతో పోటీ పడుతూ ఆసక్తిని కలిగించిన ఫ్యాషన్ షో స్టైల్ స్పెక్ట్రా రన్ వే, విద్యార్థులు ఆదివాసీలుగా ప్రదర్శించిన రూట్స్ రిట్యువల్, ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలియజేసే పంటాస్ మగోరియా, ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 విజయాన్ని గురించి తెలిపే స్టెల్లార్ ఇండియా, భక్తి తత్పరతను ఉట్టిపడే విధంగా కాస్మోస్ ప్రళయతాండవం వంటి నత్యాలు ఆహుతులను ఆద్యంతం ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో ఎఫ్ఈఐ విద్యాసంస్థల వైస్ చైర్మన్ టి.పాండురంగాచారి, మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర ప్రసాద్, అకడమిక్ హెడ్ జయశ్రీ నాయుడు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తప్పకుండా నెరవేరుస్తాం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ చెప్పిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా నెరవేరుస్తామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ నుంచి అబ్దుల్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మైనార్టీ యువకులు చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలోని వివిధ కాలనీలలో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కూకట్‌పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. సోనియాగాంధీ చెప్పిన ఆరు గ్యారంటీలకు యువత ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ తోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు సిద్ధిక్, ముక్తార్, మార్టిన్ ఇమ్రాన్, అహమ్మద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

15

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ సీనియర్ నాయకులతో ఎమ్మెల్యే సమావేశం



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజ్గిరిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామకృష్ణ ని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఓల్డ్ మల్కాజిరిలోని వారి నివాసంలో కలిసి వారి మద్దతు కోరారు. అనంతరం ఇటీవలే బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయినా సిరిగిరి నర్సింగ్ రావు తిరిగి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో జాయినింగ్ అయ్యారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ డివిజన్ అధ్యక్షుడు జీడీ సంపత్ గౌడ్, జీడీ సత్యనారాయణ బాబు, బి కే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, గౌస్ బాయ్, సనాది శంకర్, పివి సత్యనారాయణ ప్రసాద్ యాదవ్, జీడి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎడ్యుకేషన్ ఫెయిర్



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం విదేశి మెగా ఎడ్యుకేషన్ ఫెయిర్ ను వాల్మీకి గ్రూప్ పోస్టరింగ్ ఎక్సెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 దేశాలకు చెందిన యూనివర్సిటీ ప్రతినిధులు హాజరయ్యారు, 50కి పైగా యూనివర్సిటీలో విద్యార్థుల ఉన్నత చదువులకు సంబంధించిన సలహాలు సూచనలు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా కె .శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులకు విదేశీ విద్యను అభ్యసించడానికి ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విదేశీ ఎడ్యుకేషన్ ఫెయిర్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం వాల్మీకి గ్రూప్ సీఈఓ నిరుపమ దాస్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా విద్యార్థులకు విదేశీ విద్యకు సంబంధించి యూనివర్సిటీ ఎంపిక చేసుకోవడం వారికి కావాల్సిన ఆర్థిక సహాయ సహకారాలకు సంబంధించి సలహాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంతోమంది విద్యార్థులకు విదేశీ విద్య అవకాశాన్ని కల్పించిన సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులను ప్రిన్సిపాల్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ టి వి రెడ్డి, , అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి , వాల్మీకి గ్రూప్ సీఈవో నిరుపమ దాస్ , పిఆర్ఓ రవి సుధాకర్ ఏవో డా. హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం కోసం ఫ్లెక్సీల ఏర్పాటు అమానుషం



పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గండి మైసమ్మ , బహదూర్ పల్లి ప్రాంతాలలో రాత్రికి రాత్రి " ఉద్యమకారులను బలి తీసుకున్న కాంగ్రెస్ ని తెలంగాణలో బతకనీయద్దు "అనే క్యాప్షన్ తో హోర్డింగ్ లు వెలిశాయని పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి ఈ విషయంపై రిటర్నింగ్ కార్యాలయంలో శనివారం ఎన్నికల అధికారి పులి సైదులుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బలిదానాలు చేసిన ఉద్యమకారుల ఫోటోల ఫ్లెక్సీలను ఎన్నికల ప్రచారం కోసం ఉపయోగించుకోవడంపై కాంగ్రెస్ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు మండిపడు తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసువులు బాసిన ఉద్యమకారులను ప్రచారానికి వినియోగించుకోవడమే కాకుండా కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఫ్లెక్సీలు వేయడంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ ప్రధాతకు సంపూర్ణ మద్దతు : ఎమ్మెల్యే



కాలనీల సంక్షేమ సంఘాలు

నవతెలంగాణ- కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు గత తొమ్మిదేళ్ల కాలంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేసిన అభివృద్ధికి మద్దతు తెలుపుతూ వారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ వెంకటేశ్వర కాలనీ ఈస్ట్, వెంకటేశ్వర కాలనీ వెస్ట్, రాఘవేంద్ర కాలనీ, దుర్గా ఎస్టేట్స్ కాలనీ, ఎం.ఎన్.రెడ్డి కాలనీ ఫేస్ -2 సంక్షేమ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గత పాలకుల హయాంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని కాలనీలు, బస్తీలల్లో గత తొమ్మిదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు - సంక్షేమ పథకాలు చేపట్టామని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదంతో ముచ్చటగా మూడవసారి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో స్వామి ఏర్పాటు చేసుకొని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర నగర్ కాలనీ ఈస్ట్ అధ్యక్షులు కె. వేణుగోపాల స్వామి, ప్రధాన కార్యదర్శి పి. మహేశ్వర్, వెంకటేశ్వర నగర్ కాలనీ వెస్ట్ అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ చక్రవర్తి, శ్రీ రాఘావేంద్ర కాలనీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమాపతి, దుర్గా ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. విఠల్, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్: భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశాలలోలి భాగంగా శనివారం బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద గౌడ్ , మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ , ప్రజాప్రతినిధులతో కలిసి 7వ, 26వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్ ,రాఘవేంద్ర రావు ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ కాలనీ పార్క్‌లో, సైదప్ప కాలనీ మీదుగా 31,33,33 డివిజన్లు రాజీవ్ గృహకల్ప లో స్థానిక కార్పొరేటర్లు ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్ ,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ,స్థానిక డివిజన్ వాసుల ఆధ్వర్యంలో, అనంతరం 27వ 29 డివిజన్లు బండారి లేఅవుట్‌లో స్థానిక కార్పొరేటర్లు జ్యోతి నరసింహ రెడ్డి, బొర్రా దేవీ చందు ముదిరాజ్ ఆధ్వర్యంలో 28వ డివిజన్ నిజాంపేట్ ఓల్డ్ విలేజ్‌లో భారీ గా కార్యకర్తలతో పాదయాత్రగా బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశాలలో పాల్గొన్నారు. భాగంగా డివిజన్ పరిధిలో పలువురు సీనియర్స్, యువకులు, మహిళలు అసోసియే షన్ సభ్యులు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్, ప్రజాప్రతినిధులు,సభ్యులు మాట్లాడు తూ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో సాధించిన ప్రగతిని తెలియజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేష ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన : మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి ఆర్టీసీ కాలనీలో ఏర్పాటు చేసిన మౌలాలి డివిజన్ ఆశీర్వా ద సభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడి ఇంటిలో పండగే అన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 6 పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు మరో మారు తనను ఆశీర్వదించి ఈ ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి, సంక్షే మంతో మీ అందరి రుణం తీర్చుకుంటానని చెప్పా రు. మల్కాజిగిరి నియోజ కవర్గాన్ని ఆదర్శవంతం గా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు



వెంకటేష్, డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్,ఫెడరేషన్ అధ్యక్షుడు చుంకు శ్రీని వాస్, జనార్ధన్ రెడ్డి, దశరథ్ రెడ్డి, శివాజీ, వైస్ ప్రెసిడెంట్ ఎండి ఫారుక్ డాక్టర్ కృష్ణానగర్, ఆర్టీసీ కాలనీ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఎన్ఎం సి 17వ వార్డు కౌసల్య కాలనీలో ఎన్నికల ప్రసారంలో భాగంగా కార్పొరేటర్ అగం రాజు ముదిరాజ్ ఎస్ ఎస్ కె.ప్లాటినమ్స్ ఏ.బి.సి బ్లాక్స్ డిఎన్ఆర్ హర్షిత్ రెసిడెన్సి అపార్ట్మెంట్స్ లో ప్రతి ఫ్లాట్ కు వెళ్లి, ప్రతి ఓటరను కలసి బి ఆర్ ఎస్ పార్టీ(కారు) గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న వివేకానంద గౌడుని అత్యధికమెజారిటీతో గెలిపించవలసినదిగా కోరారు. ఈ ఎన్నికల ప్రసారంలో కార్పొరేటర్ తో పాటు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రగతి నగర్ కాకతీయ హిల్స్ లోని అజయ ఆర్కేడ్ అపార్ట్‌మెంట్ వారి విజ్ఞప్తి మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సందర్శించి వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు నీరు, డ్రయినేజీ, దోమలు, రోడ్లు, ట్రాఫిక్ తదితర సమస్యలు గురించి అడిగి తెలుసుకుని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు హన్మంత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగేష్, మురళి, అబ్బూరి సాయి, ప్రసన్న కుమార్, రాజశేఖర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



పురుషుల కమిషన్ ఏర్పాటు చేయాలి

▸ **మేరా అధికార్ రాష్ట్రీయ దళ్ జిల్లా నేత హర్మిత్ సింగ్**



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పురుషుల సంక్షేమం, సమానత్వం కోసం పురుషుల కమిషన్‌ను ఏర్పాటు చేయాలని మేరా అధికార్ రాష్ట్రీయదళ్ హైదరాబాద్ జిల్లా సమన్వయకర్త హర్మిత్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదివారం అంతర్జాతీయ పురుషుల దినోత్సవం రోజున కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. 498 (ఏ) వంటి చట్టాలు దుర్వినియోగం అవుతుందని దీనిని అరికట్టాలన్నారు. జాతీయ క్రైమ్ రికార్డ్ డేటాలో పురుషులపై నేరాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డుపై నిరాశ్రయులైన వారిలో 80 శాతం మంది పురుషులే ఉన్నారన్నారు. పురుషుల ఆరోగ్య సమస్యలు, సుసైడ్ రేట్లు గృహ హింస మహిళల కంటే 3 రెట్లు ఎక్కువగా ఉన్నారన్నారు. పురుషులకు లింగ నిర్ధిష్ట చట్టాలు, పురుషులకు కమిషన్ లేకపోవడం దారుణమన్నారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పురుషుల హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రారంభిస్తామన్నారు. ఆరోగ్యం, ఉద్యోగ భద్రత, బాల కార్మిక విద్యకు సంబంధించిన పురుషుల నిర్దిష్ట సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను అసెంబ్లీకి పంపండి



సీపీఐ(ఎం) ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. దశరథ్

నవతెలంగాణ - ముషీరాబాద్

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. దశరథ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాంనగర్ బాగ్‌లింగంపల్లిలో ఎల్ఐసీ కాలనీ, ఈడబ్ల్యూఎస్ కోటర్స్, అచ్చయ్య నగర్ తదితర బస్తీల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వాటి పరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందన్నారు. బాగ్‌లింగంపల్లిలో అనేక సమస్యలపై సీపీఐ(ఎం) పోరాటం చేసిందన్నారు. వీఎస్టీ రోడ్ వైడింగ్, ఈడబ్ల్యూ క్వార్టర్స్, పాలమూరు బస్తీ, అచ్చయ్య నగర్ బస్తీలలో మురుగునీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామన్నారు. మహిళా సంఘాలకు పొదుపు గ్రూపు వేసి వారందరికీ లోన్లు వచ్చే విధంగా ఇప్పటికి ఒక్కొక్క గ్రూప్‌కు ఐదు, ఆరుసార్లులోన్లు తీసుకున్న దాఖలాలు ఉన్నాయని, ఒక్కో గ్రూప్ ఇప్పటికీ 10, 20, లక్షల వరకు లబ్ధి పొందాయన్నారు. అది సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా సాధ్యమైందని గుర్తు చేశారు. బాగ్ లింగంపల్లి హౌసింగ్ బోర్డ్ లాండ్స్ కబ్జా కాకుండా అడ్డుకొని వాటి పరిష్కరించామన్నారు. అనేక సమస్యలు పరిష్కరిస్తున్న సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి రాములు, కే రమేష్, సైదులు, ఆర్ వెంకటమ్మ, చెన్నయ్య, లక్ష్మి ,వెంకన్న, నరేందర్ ,వీరయ్య, వీరేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రార్ ఆఫ్ పబ్లికేషన్స్ డిప్యూటీ రిజిస్ట్రార్‌గా వీవీఎల్. చంద్రకళ



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

రిజిస్ట్రార్ ఆఫ్ పబ్లికేషన్స్ డిప్యూటీ రిజిస్ట్రార్‌గా వీవీఎల్. చంద్రకళ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. శనివారం అఫ్జల్‌గంజ్ లోనిరాష్ట్ర కేంద్ర గ్రంథాలయ ఆవరణలో ఉన్న రిజిస్ట్రార్ ఆఫ్ పబ్లికేషన్స్ కార్యాలయంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో సర్క్యులేట్ అవుతున్న దిన పత్రికలు, మ్యాగ్జిన్‌లు, అచ్చయిన అన్ని పుస్తకాలు పత్రికలు మ్యాగ్జిన్లు రిజిస్ట్రార్ చేసుకోవాలని కోరారు.

టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందజేత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్‌లో చాప్టర్ సెవెన్ స్పెఫ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిక్షయ మిత్రలో భాగంగా టీబీ వ్యాధితో బాధపడుతున్న 15 మందికి 6 నెలలకు సరిపడ న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీరంగా అబ్కారి, ఉస్మానియా యూనిట్ ఎన్.టీ.ఈ.ఆర్. డాక్టర్ విజయ్ కుమార్, సూపర్ వైజర్ ఖాలీద్, టీహెచ్ అమరావతి, ఎల్.టీబీ సుభద్ర, యూ. శ్రవంతి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి

కాంగ్రెస్ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్



నవతెలంగాణ - ముషీరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ముషీరాబాద్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్‌లోని చాపల మార్కెట్ కుమ్మరి బస్తీ, ఫ్రెండ్స్ కాలనీ, మోహన్ నగర్, బ్రహ్మంగారి టెంపుల్ చర్చిగల్లీ, తదితర బస్తీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు పాలనలో ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేదన్నారు. సంక్షేమ పథకాల పేరున ప్రతి ఒక్కరిని లూటీ చేసిందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ ఇష్టానుసారంగా ధరలను పెంచి సామాన్యుడి నడ్డి విరిసింది అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయంగా అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. ప్రజలు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అమరవీరుల ఆశయసాధనకు కృషిచేసి ఆదర్శవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దుతామన్నారు. ముషీరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు. ఈ పాదయాత్రలో యువ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, అరవింద్ (టిల్లు) యాదవ్, నాగభూషణం గౌడ్, అనసూయ, కృష్ణవేణి , జనగా శ్రీనివాస యాదవ్, పెండం శ్రీనివాస్ యాదవ్, కిరణ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

గెలుపు కోసం యువత కృషి చేయాలి



▸ **ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**

నవతెలంగాణ-ముషీరాబాద్

యువత తన గెలుపునకు కృషి చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బోలక్‌పూర్ డివిజన్‌లోని హెరిటేజ్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం యువ నాయకులు ముఠా జైసింహ ఆధ్వర్యంలో యూత్ సమ్మిట్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకులు ముఠా జైసింహ, తలసాని సాయి కిరణ్, తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మెన్ మన్నె క్రిశాంక్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఠా జైసింహ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో యువత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. యువతరం ముందుంటే గెలుపు నాపడం ఎవరి తరమూ కాదన్నారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా, ముఠా గోపాల్‌ను రెండోసారి ఎమ్మెల్యేగా చేయడానికి కృషి చేయాలన్నారు. ముషీరాబాద్‌లో ఇతర పార్టీలు కనీసం పోటీలో కూడా లేవన్నారు. గతంలో రెండో స్థానంతో సరిపెట్టుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి తర్వాత నియోజకవర్గం నుంచి పారిపోయాడన్నారు. మూడో స్థానానికి దిగజారిన డాక్టర్ లక్ష్మణ్ ఉత్తరప్రదేశ్‌కు పారిపోయాడన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు వచ్చిన ఓట్లును చూస్తే బీజేపీ, కాంగ్రెస్ ఇద్దరి అభ్యర్థులకు వచ్చిన ఓటింగ్ శాతం కంటే ఎక్కువ అని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి ఎక్కాలనందు యాదవ్, ఎన్నారై విభాగం నాయకులు కూర్మాచలం అనిల్, సంగిశెట్టి జగదీష్, ముఠా పద్మ నరేష్ ,బింగి నవీన్, డివిజన్ అధ్యక్షులు వై శ్రీనివాస్, మహమ్మద్ అలీ, వల్లాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకే మా పూర్తి మద్దతు : మాల జేఏసీ



నవతెలంగాణ - ముషీరాబాద్

బీఆర్ఎస్ పార్టీకి తమ పూర్తి మద్దతు అని హైదరాబాద్ జిల్లా మాల సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కార్య వర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మాల జేఏసీ చైర్మెన్ ఉత్తమ్ సుమన్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి పదేండ్లు గడుస్తున్నా తరుణంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, ఉచిత మంచి నీటి సరఫరా, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, డబుల్ బెడ్ రూం, ఉన్నత విద్య కొరకు అంబేద్కర్ ఓవర్ సీస్ విద్య (20లక్షల రూపాయలు), 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ సచివాలయం అంబేద్కర్ పేరు, గ్రామాల్లో 125 యూనిట్స్ వరకు ఉచిత కరెంట్ అలాంటి ఎన్నో కార్యక్రమాలు దళితుల అభివృద్ధికి దోహదం అన్నారు. అందుకే హైదరాబాద్ జిల్లా మాల జేఏసీ బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు పలుకుతుందన్నారు. భాగ్యరెడ్డి వర్మ విగ్రహం, నగరంలో మాల భవనం నిర్మాణం, లోయర్ టాంక్ బండ్‌లో అంబేడ్కర్ భవన్ పున నిర్మాణం, దళిత బంధులో మాలలకు సమన వాట ఇవ్వాలని ప్రభుత్వానికి చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో చైర్మెన్ ఉత్తమ్ సుమన్, బోయమన సత్యనారాయణ, ముప్పిడి బల్వంత్, పర్వపు శ్రీధర్, పాలడుగు శ్రీనివాస్, బాపన్ పల్లి చేనేశ్వర్, పరుశురాం, అచ్చుటయ్య, కిరణ్ కుమార్, కే.వి.ఎస్.రాజు, అరవింద్, క్రాంతి, కనకయ్య, ఉమకంత్, దాసరి విశాల్ ,జై కుమార్ పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా

నవతెలంగాణ-అంబర్‌పేట



బాగ్ అంబర్‌పేటకు చెందిన దివిటి రజినికాంత్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసినట్లు తెలిపారు. శనివారం అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...2015 నుంచి బీఆర్ఎస్ పటిష్టత కోసం కీలకంగా పనిచేస్తే తగిన గుర్తింపు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు జీహెచ్ఎంసీ ఎన్నికలు, ఒక అసెంబ్లీ ఎన్నికల్లో గ్రౌండ్ స్థాయి నుంచి పని చేసి పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేశానన్నారు. రాష్ట్ర ప్రదేశ్ గంగపుత్ర సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు నిర్వహిస్తు బీఆర్ఎస్ కోసం పని చేశానన్నారు. గత 8 ఏళ్లుగా పార్టీలో అంకితభావంతో పనిచేస్తే తగిన ప్రాధాన్యత, గుర్తింపు లభించకపోవడంతో రాజీనామా చేస్తున్నట్టు చెప్పారు. త్వరలో ఏ పార్టీలో చేరబోయేది తన సన్నిహితులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానన్నారు.



తెలంగాణ పోరాట యోధురాలు సుక్కమ్మను రాంనగర్ అచ్చయ్య నగర్‌లో తన నివాసంలో సీపీఐ(ఎం) ముషీరాబాద్ అభ్యర్థి దశరథ్ కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆమె యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ పోరాట యోధురాలు సుక్కమ్మను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు.

-నవతెలంగాణ -ముషీరాబాద్

ప్రజలందరి సంక్షేమమే మా పార్టీ లక్ష్యం



జన రాజ్యం పార్టీ మ్యానిఫెస్టో విడుదల

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలో సంక్షేమ జనరాజ్యం, దేశ ప్రజలందరి సంక్షేమమే మా పార్టీ ప్రధాన లక్ష్యమని జన రాజ్యం పార్టీ ప్రకటించింది. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జెఎల్.ఆశీర్వాదం, మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ పోకూరి లక్ష్మణాచారి, ముషీరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి ఉట్కూరి సాయి లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు డానియేల్ టోనీ తదితరులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా తమ పార్టీ ఎంతో కృషి చేస్తుందన్నారు. పిల్లలకు ఉచితంగా విద్యను అందించేందుకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి, అంతర్జాతీయ స్థాయి స్టాండర్డ్ సదుపాయాలు, విదేశీ విద్యకు కృషి చేస్తామని, నిరుద్యోగులు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు సాధించడం కోసం స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాంలు, అవగాహన సదస్సులు, సాఫ్ట్ వేర్ కంపెనీల బ్రాంచీల ఏర్పాటుకు కృషి చేస్తామని, అవినీతి, మోసాలు, లంచాలు అరికడతామని, రాష్ట్రంలో శాంతి భద్రలను కాపాడతామని హామీ ఇచ్చారు.

ఉప్పల్ మండల ఆర్యవైశ్య మహాసభ

అధ్యక్షుడిగా ఎర్రం సుధాకర్ గుప్తా ఎన్నిక



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కన్వీనర్ మంచికంటి రాజ వర్ధన్ గుప్తా, బిక్కుమల్ల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు నేతి రాముల గుప్తా, మాజీ మేడ్చల్ జిల్లా కోశాధికారి బచ్చు నగేష్ కుమార్ గుప్తా, ప్రస్తుత కార్యనిర్వహణ అధికారి బచ్చు ప్రమోద్ గుప్తా, బస్తీ సంఘం అధ్యక్షుల సమక్షంలో హెచ్ బీ కాలనీ మౌలాలి ఆర్యవైశ్య సంఘానికి చెందిన చైర్మెన్ ఎర్రం సుధాకర్ గుప్తాను ఉప్పల్ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌బీ కాలనీ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టో 'భస్మాసుర హస్తం'

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

సంగిశెట్టి జగదీశ్వర్ రావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కాంగ్రెస్ మేనిఫెస్టో అభయ హస్తం కాదని, భస్మాసుర హస్తం అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంగిశెట్టి జగదీశ్వర్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ రిలీజ్ చేసిన మేనిఫెస్టో కాదు మ్యానిప్లేటెడ్ పేపర్స్ అని, తలా తోక లేకుండా ఉందన్నారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మ్యానిఫెస్టో కాదు మ్యానిప్లేటెడ్ పేపర్స్ అని, శాస్త్రీయంగా, అవగాహన లేకుండా ఉందన్నారు. ఇది సీఎం కేసీఆర్‌ను బద్నామ్ చేయడానికి చేసిన మ్యానిఫెస్టో అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై అవగాహన లేకుండా మ్యానిఫెస్టో ఉందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఆదాయానికి మించి ఉందన్నారు. సీఎం కేసీఆర్ పథకాలు ఆదాయాన్ని సృష్టించి కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. శాస్త్రీయంగా కాల్క్యులేషన్ లేకుండా ప్రజలను మభ్య పెట్టడానికి 6 గ్యారంటీలు తెచ్చారని అన్నారు. కర్ణాటకలో అమలు కానీ 6 గ్యారంటీలు తెలంగాణలో ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. 40 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారన్నా రేవంత్‌రెడ్డి, 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చి మిగతా వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఉద్యమకారులను ఆదుకుంటామన్న కాంగ్రెస్ పార్టీ 14 ఏండ్లు ప్రభుత్వంలో ఉందని, 400 మంది అమరులైతే వారిని ఎందుకు ఆదుకోలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అమరుడైన శ్రీకాంతాచారి తల్లికి టికెట్ ఇచ్చి ఎందుకు గెలిపించలేక పోతున్నారన్నారు. మీరు ఇంటికి రెండు టికెట్ లు తీసుకున్నారని ప్రశ్నించారు. బీసీలకు బీఆర్ఎస్ కంటే ఎక్కువ ఇస్తామన్న రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ కంటే 1 సీటు తక్కువ ఇచ్చి అందులో గెలవని ఓల్డ్ సిటీలో బీసీలకు టికెట్లు ఇచ్చి మోసం చేశారన్నారు. గత జూన్ నెలలో ఆన్‌లైన్‌లో రాజీవ్ గాంధీ క్విజ్ కంపిటేషన్ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ మహిళలకు స్కూటీ, లాప్ టాప్స్, మొబైల్స్ ఇస్తానని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోకు మోసపోయిన అక్కడి ప్రజలు, ఇక్కడ మోసపోవొద్దని కోరారు. అభివృద్ధి దశలో ఉన్న తెలంగాణను ఆగం చేసుకోకుండా బీఆర్ఎస్ కారు గుర్తును గెలిపించి, భవిష్యత్ తరాలకు మరింత అభివృద్ధిని అందించాలని ఆయన కోరారు.

వలస జీవుల డిమాండ్లను పరిష్కరించే పార్టీకే మా మద్దతు



ముంబై తెలంగాణ బహుజన ఫోరం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ముంబై వలస జీవుల డిమాండ్లను అమలు చేస్తామని హామీ ఇచ్చే పార్టీకే తమ మద్దతు ఇస్తామని ముంబై తెలంగాణ బహుజన ఫోరం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ముంబైకు వలస వెళ్లిన జీవుల ఓట్లు ఇక్కడ 15 లక్షలకు పైగా ఉన్నాయని, తెలంగాణ ఉద్యమంలో తాము కీలక పాత్ర పోషించామని, తమ మాతృభూమి అయిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో తాము భాగస్వాములుగా ఉన్నామని ఫోరం తెలిపింది. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోరం రాష్ట్ర కన్వీనర్ సిరిపంగి రవీందర్, కో-కన్వీనర్లు చుక్క అంజయ్య, కొమ్ము అంజయ్య సి. హెచ్.గణేష్ ముదిరాజ్, మూలనివాసీ మాలజీ, గ్యార శేఖర్ తదితరులు మాట్లాడుతూ.. వలస రవాణా సౌకర్యం కల్పించడంలో అధికారంలోకి వచ్చే ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసి అమలు చేస్తామని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలస జీవులకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, శ్రమ జీవులకు షెల్టర్‌తో కూడిన 'తెలంగాణ కార్మిక భవనం' బికెసి ప్రాంతంలో ఏర్పాటు చేయాలని, దీపావళి, వేసవి సెలవుల్లో ముంబై నుంచి తెలంగాణకు ప్రయివేటు బస్సుల్లో రాకపోకల ధరలు తగ్గించాలన్నారు. లగ్జరీ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రత్యేక నిధిని కేటాయించాలని వారు కోరారు. గతంలో తమ సమస్యలపై తెలంగాణ ప్రభుత్వానికి, అధికారులకు పలు మార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకో లేదని వాపోయారు. ఇప్పటికైనా వలస జీవుల సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని వారు కోరారు.

సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం





నవతెలంగాణ - ముషీరాబాద్

భక్తి టీవీ కోటి దీపోత్సవ మహా కార్యక్రమం ఐదోవ రోజు అశేష జనవాహిని మధ్య మొదలైంది విశేషంగా 5వ రోజు సింహచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు వేద పండితులు అనంతరం శేష వాహనం పై స్వామి అమ్మవార్లు ను ఊరేగించారు. దీపోత్సవంలో శ్రీ వామనాశ్రమం స్వామీజీ (హల్దీపుర మఠం, కర్ణాటక) శ్రీ రితేశ్వర్ స్వామీజీ (ఆనంద్ ధామ్, బృందావనం) అనుగ్రహ భాషణం నిర్వహించారు. ప్రముఖ నాయనార్ల చరిత్రకారిణి అరుణాచల మాధవి వేదికపై తన ప్రవచనంతో భక్తుల్లో భక్తి భావాన్ని వెల్లువెత్తిన్నారు. వేదికపై శ్రీ నరసింహ స్వామి రక్షా కంకణ పూజ భక్తుల చేత పూజ చేయించారు.